తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 07 డిసెంబర్ 2024 | పేజీలు-22

రేపు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో

# కేసీఆర్ సమావేశం



హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమవుతారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం జరగనుంది. - మిగతా2లో



# ఏడుపాయల చైర్మెన్ పదవి ఎవరికి దక్కేనో?



- పాలకవర్గ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ
- దేవాలయ చైర్మెన్ పదవికి పోటీ తీవ్రం
- పాపన్నపేట మండలానికి చెందిన కాంగ్రెస్ లీడర్ల ప్రయత్నాలు
- ముందు వరుసలో శ్రీకాంత్ రెడ్డి
- అమ్మ కటాక్షం..... ఎమ్మెల్యే మైనంపల్లి ఆశీస్సులు ఎవరికో...?



మెదక్ ప్రతినిధి డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి )

రాష్ట్రంలో వివిధ జిల్లాలోని దేవాలయాల పాలక వర్గాల ఏర్పాటుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనేపథ్యంలో రాష్ట్రంలో తెలంగాణ లోనే ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్ పల్లి శివారు లోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత దేవాలయ చైర్మెన్, డైరెక్టర్ పదవులు ఎవరికి దక్కుతాయనేది ఆసక్తికరంగా మారింది. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించాక బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీకి చెందిన వారికే ఏడుపాయల చైర్మన్, డైరెక్టర్ పదవులు దక్కాయి. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి - మిగతా2లో

# అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు



హైదరాబాద్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం అనగారిన వర్గాల కోసమే మాత్రం కాదు.. సకల వర్గాల అభ్యున్నతికి ఆయన శ్రమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన జెఎన్టీయూ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి సభలో ప్రసంగించారు. ఆయన కేవలం దళితులు ,గిరిజనలు, అణగారిన వర్గాల కోసమే పని చేశారని చిత్రించడానికి చాలామంది ప్రయత్నం చేస్తున్నారు అది సరైనది కాదు అన్నారు. ఆయన కృషి ద్వారానే అందరికీ సమానంగా ఓటు హక్కు లభించింది అన్నారు. ఓటు హక్కు లేకపోతే ఏ - మిగతా2లో

# వచ్చే ఐదేళ్లలో కొడంగల్ రూపురేఖలు మారుతాయి

కొడంగల్ డిసెంబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్ :

మనిషి అంకిత భావం, మంచి లక్ష్యంతో పని చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం కొడంగల్ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనరసింహ, సుద్దీళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు లు కొడంగల్ నియోజక వర్గంలో 76 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. వికారాబాద్ జిల్లాలో 24.11 కోట్ల వ్యయంతో చేపట్టే పలు పనులకు శంకుస్థాపన గావించారు. ఇందులో బొమ్మరాస్ పేట్ మండలంలో 267.50 - మిగతా2లో



# ఏడుపాయల చైర్మెన్ పదవి ఎవరికి దక్కేనో...

-మొదటిపేజీ తరువాయి

రావడం, స్థానికంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలవడంతో ఆ పార్టీ నాయకుల్లో ఆశలు చిగురించాయి. 12 డైరెక్టర్ పోస్టులు ఎండోమెంట్ పరిధిలో ఉన్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ పాలకవర్గంలో మొత్తం 14 డైరెక్టర్ పోస్టులు ఉంటాయి. ఇందులో ఆలయ పూజారి ఒకరు ఎక్స్ అఫిషియో మెంబర్ గా , మరొక దాతకు అవకాశం ఉంటుంది. ఈ రెండు పోను మిగిలిన 12 పోస్టులలో 10 డైరెక్టర్ పోస్టులు పాపన్నపేట మండలం, రెండు డైరెక్టర్ పోస్టులు కొల్చారం మండలానికి చెందిన వారికి కేటాయిస్తారు. అయితే కొల్చారం మండలానికి అదనంగా మూడు పోస్టులు కేటాయించాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ప్రయత్నాలు చేస్తున్నారని విశ్వస నీయ సమాచారం, గత కాంగ్రెస్ పాలనలో నాటి భారీ నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు సుదర్శన్ రెడ్డి కృషి తో బ్రిడ్జి నిర్మాణాల కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.కాగా అట్టి నిధులు సరిపోక పొగ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మరి కొన్ని నిధులు మంజూరు చేయగా కొల్చారం మండలం పోతం శెట్టిపల్లి చౌరస్తా నుండి ఏడుపాయల వనదుర్గ మాతా దర్శనానికి వెళ్లేందుకు వెళ్లడానికి బ్రిడ్జిలు ఆరు సంవత్సరాల క్రితం అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చే భక్తులకు సుమారు 40 కిలోమీటర్ల మేర దూరం తగ్గిందని భక్తులు ప్రతి ఆదివారం మంగళవారం శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో వన దుర్గ భవానిని దర్శించుకుంటారు. అందువలన కొల్చారం మండల కేంద్రాన్ని కూడా పరిగణలోకి తీసుకొని డైరెక్టర్ పోస్టులు కనీసం ఐదు కేటాయించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం డైరెక్టర్ల ఎన్నిక పూర్తయ్యాక వారిలో నుంచే ఒకరిని చైర్మెన్ గా ఎన్నుకుంటారు. చైర్మెన్ పదవికి పోటీ తీవ్రం గతంలో నియామకం అయిన ఏడుపాయల దేవాలయ పాలక మండలి పదవీ కాలం గత ఆగస్టు 6 వ తేదీతో ముగిసింది. దీంతో కొత్త పాలక మండలి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది. తాజాగా ప్రభుత్వం కొత్త పాలక మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయడంతో కసరత్తు మొదలైంది. దేవాలయ పాలక మండలి డైరెక్టర్ పదవులకు పెద్దగా పోటీ లేకున్నా కీలకమైన చైర్మెన్ పదవికి పోటీ ఎక్కువగా ఉంది. మొదటి నుంచి ఏడుపాయల దేవాలయ చైర్మెన్ పదవి పాపన్నపేట మండలానికి చెందిన వారికే కేటాయించడం ఆనవాయితీగా వస్తోంది. కాగా ఈ సారి మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప, పోడిచన్పల్లి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, కొత్తపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ మల్లప్ప, నాగ్సాన్ పలికి చెందిన ఏడుపాయల మాజీ చైర్మెన్ పార్షి నర్సింలు, యూసుఫ్పేటకు చెందిన శ్రీకాంత్ రెడ్డి, కొడపాకకు చెందిన జంగం సతీష్ , పంతులు భూమన్న, కుర్తివాడకు చెందిన శ్రీధర్, చిత్రియాలకు చెందిర రఘు ఈ సారి చైర్మెన్ పదవి రేసులో ఉన్నారు. కాగా అధికార పార్టీకి చెందిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆశీస్సులు ఉన్న వారికే పదవులు దక్కే అవకాశం. ఈ మేరకు ఆశావహులు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఆశీస్సులతో ఏడుపాయల చైర్మెన్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే పోటీ ఎక్కువగా ఉండటంతో ఏడుపాయల దేవాలయ చైర్మెన్ పదవి ఎవరికి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది.

**యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డికి చైర్మన్ అవకాశం .....?**

కాంగ్రెస్ పార్టీలో ఆది నుండి నేటి వరకు పార్టీ ఫిరాయించకుండా పట్టువదలని విక్రమార్కుడిలా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్న యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ ఏ పదవిని ఆశించకుండా ఇప్పటివరకు క్రియాశీలకంగా పనిచేస్తున్న యువకిషోరం శ్రీకాంత్ రెడ్డి, ఆధ్యాత్మిక భావనతో 14 ఏళ్ల నుండి అయ్యప్ప మాల ధరిస్తూ సనాతన ధర్మాన్ని పాటిస్తున్న యువ నాయకుడు మాఘ అమావాస్యను పురస్కరించుకొని సుమారు నాలుగు ఐదు వేల మందికి అన్నదాన వితరణ కార్యక్రమం చేపడుటుంటాడు. అలాంటి యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డికి ఏడుపాయల వన దుర్గ మాత కటాక్షంతో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆశీస్సులు శ్రీకాంత్ రెడ్డి వైపే మెండుగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎందుకంటే ఇప్పటివరకు పార్టీ పరంగా ఏ నామినేట్ పదవిని కూడా ఆశించని వ్యక్తి యువకుడు ఏడుపాయల పాలక మండలి చైర్మన్ పదవిని వరిస్తే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాడని పలువురు భక్తులు నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు

-మొదటిపేజీ తరువాయి



రాజకీయ నాయకుడు ఇంటికి వచ్చి రెండు చేతులు జోడించి దండం పెట్టేవాడు కాదు అన్నారు. హిందూ వివాహ చట్టం ద్వారా అనగదొక్కబడిన మహిళలకు హక్కులు కల్పించారని అందుకోసం ఆయన తన న్యాయశాఖ మంత్రి పదవిని వదులుకున్నారని గుర్తు చేశారు. ఆయన కృషి ద్వారా వచ్చిన హిందూ వివాహ చట్టం మూలంగా మహిళలకు ఆస్తిలో వాటా, విడాకులకు చట్టబద్ధత లభించింది అన్నారు. మహిళలకు మెటర్నిటీ లీవ్, మైనింగ్ లేబర్ యాక్ట్ ఇవన్నీ ఒక వర్గానికి సంబంధించిన హక్కులు కాదు అన్నారు. 8 గంటల పని విధానాన్ని అమల్లోకి తెచ్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు మేడే సందర్భంగా అందరూ దండ వేయాలని అన్నారు. అంబేద్కర్ మనదేశంలో పుట్టడం మనందరి అదృష్టం, ఆయన ద్వారా అద్భుతమైన రాజ్యాంగం మన దేశానికి అందుబాటులోకి వచ్చింది అన్నారు. బాబాసాహెబ్ జీవితంలోని అనేక సంఘటనలను ఆయన పాజిటివ్గా తీసుకున్నారని.. బడిలో కూర్చునే అవకాశం ఇవ్వకపోయినా బడి బయట కూర్చుని పంతం పట్టి చదువుకుని కొలంబియా విశ్వవిద్యాలయం వరకు వెళ్లారని నేడు యావత్ ప్రపంచం బాబాసాహెబ్ గురించి మాట్లాడుకునే స్థాయికి చేరుకున్నాడని అన్నారు. సమాజంలో అసమానతలు తగ్గించడానికి ఆయన అనేక విద్యాసంస్థలు స్థాపించారని తెలిపారు. భారతదేశంలో సకల సమస్యల పరిష్కారానికి భారత రాజ్యాంగం ఒక్కటే ఆధారం అని మనమంతా బలంగా విశ్వసిస్తే అది మనల్ని కాపాడుతుంది అన్నారు. ప్రియాంబుల్ ను అందరూ నెలకు ఒకసారైనా చదవాలని, భారత రాజ్యాంగ సారం మొత్తం ఆ ఒక్క పేజీలో ఉంటుందని తెలిపారు. తాను ప్రియాంబుల్ అమలు నిత్యం ప్రయత్నిస్తానని తెలిపారు. మనదేశంలో అద్భుతమైన మానవ వనరులు ఉన్నాయి అవి జాతుల మధ్య పోరాటంతో నిర్వీర్యం అవుతున్నాయి, అది లేకుండా ఉంటే భారతదేశం ఇప్పటికే ప్రపంచంలో మొదటి స్థానంలో ఉండేది అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని అంబేద్కర్ చూపిన మార్గాన్ని యావత్ రాష్ట్ర ప్రభుత్వం బలంగా విశ్వసించి ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఒక ఏడాదిలో రెసిడెన్షియల్ పాఠశాలలకు 70 కోట్లు ఖర్చు చేస్తే.. మా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి ఒక ఏడాదిలోని 5 వేల కోట్లు ఖర్చు చేస్తుందని వివరించారు. గత పది సంవత్సరాలుగా డీఎస్సీ జాడలేదు.. మేం అధికారంలోకి రాగానే 11000 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాం, మరో 6000 పోస్టులతో మరో డీఎస్సీ నిర్వహిస్తున్నామని తెలిపారు. 65 ఐటిఐ లను అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాలుగా మార్చామని తెలిపారు.

## వచ్చే ఐదేళ్లలో కొడంగల్ రూపురేఖలు మారుతాయి ::

-మొదటిపేజీ తరువాయి

లక్షలు, దౌల్తాబాద్ మండలం 413.10 లక్షలు, దుద్యాల్ మండలం 13.54 కోట్లు, కొడంగల్ మండలం 376 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం హరికృష్ణ మూవ్ మెంట్ చారిటేబుల్ ఫౌండేషన్ అల్పాహార వంటశాల ప్రారంభించిన అనంతరం ఫౌండేషన్ తెలంగాణ అధ్యక్షులు సత్య గౌరచంద్ర దాస అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. విద్యా, వైద్యం ద్వారా సామాన్య ప్రజానీకానికి సేవ చేయడం అదృష్టకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యా వైద్యం పట్ల స్పష్టమైన అవగాహన ఉందని, ఆదిశగానే ముఖ్యమంత్రి చొరవ సహకారంతో ఉన్నత ప్రమాణాలతో , అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన అభిప్రాయపడుతూ.. మీకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చిన హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటేబుల్ ఫౌండేషన్ సేవలను మంత్రి అభినందియమన్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని 8 మండలాలైనా కొడంగల్, బొమ్మరాస్ పేట్, దూద్యాల్ , దౌల్తాబాద్, నారాయణ పేట జిల్లాలోని గుండుమల్ , కోస్గి, కొత్తపల్లి, మద్దూరులాలోని 312 ప్రభుత్వ పాటశాలలోని 28 వేల మంది విద్యార్థులకు అల్పాహారాన్ని అందించడం మంచి పరిణామానికి నిదర్శనమని మంత్రి తెలిపారు. వికారాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ, పరిశ్రమల శాఖ దుద్దీల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విద్యా విధానంలో ఎన్నో మార్పులు తీసుకొస్తూ , విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎన్నో ప్రాంతాల్లో బృహత్తర కార్యక్రమాలు చేపడుతున్న హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెనుకబడి ఉన్న పాలమూరు జిల్లాను అభివృద్ధిపరిచేందుకు ఎన్నో ప్రణాళికతో ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు . పారిశుద్ధ్య పనులతో పాటు రైతాంగ సోదరులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రాబోయే నాలుగు సంవత్సరాల్లో మంచి ప్రణాళికలతో రాష్ట్ర అభివృద్ధికి వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చదువు చూపుతుందని ఆయన వెల్లడించారు.

పర్యాటక, సాంస్కృతి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... వెనుకబడిన ప్రాంతమైన పాలమూరుకు మహర్దశ ప్రారంభమైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కా ప్రణాళికతో సాగునీటి ప్రాజెక్టులతో రైతులకు సాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హరే కృష్ణ మూమెంట్ సేవలు రాష్ట్ర నలుమూలల రావాలని తన కోరికను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వయట్రీస్ హెడ్ మిచెల్ డొమినికా కోడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.

**ఏం విగ్రహమంటూ కేటీఆర్ ఆగ్రహం**

సచివాలయంలో ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

పరిగి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్య్యా నాయక్ శుక్రవారం పరిగి పట్టణములో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశంలో వున్నా మూలనివాసి బహుజనులకు మనుషులుగా కూడా చూడని రోజుల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికి సమానంగా ఓటు హక్కును సాధించి పెట్టినారని అని అన్నారు. భారత రాజ్యాంగం వ్రాసే క్రమంలో భార్య నలుగురు సంతానంను కోల్పోయిన కూడా ఈ దేశంలో పేద ప్రజలకోసం వివిధ దేశాలు తిరుగుతూ ఆరోగ్యం ను కూడా లెక్క చెయ్యకుండా 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో భారత రాజ్యాంగం ను పూర్తి చేసి అందరికి సమాన హక్కులను కల్పించిన మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్, యువకులు అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుండి నడవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్



హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, రాజన్న, అంబేద్కర్ సంఘాల పరిగి డివిజన్ అధ్యక్షులు సాలెటి వెంకట్, అంబేద్కర్ సంఘాల తాలూకా నాయకులు యం శ్రవణ్ కుమార్, ఎం వి యఫ్ రాములు, గట్టుపల్లి రవి, పెద్ది రాజు, ఆనంద్ నాయక్, మోతిలాల్, బాబ్య నాయక్, రవీందర్ నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సిద్ధాంతాల సాధనకు కృషి చేయాలి

**-బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాళ్ల నిరంజన్**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 06 ప్రజా జ్యోతి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సిద్ధాంతాలను ముందుకు తీసుకుపోవడమే బాబా సాహెబ్ అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్. కాళ్ళ నిరంజన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పాలమూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ళ నిరంజన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశా సిద్ధాంతాలను ముందుకు తీసుకుపోవడమే బిఆర్ అంబేద్కర్ కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయిన బి ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం, ఆర్థిక, రాజకీయ, విద్య ఇలాంటి అన్ని రంగాలలో సమానత్వంగా సామాజిక న్యాయం జరిగే విధంగా కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో



పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దన్నోజు అరవింద్ చారి, నేష లక్ష్మయ్య, తీగల భాస్కర్, మధు, నవీన్, మల్లేష్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏ. సి బి అధికారులకు పట్టుబడ్డ మహాదేవపల్లి కార్యదర్శి

కల్హేర్. డిసెంబర్ 6 ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రం కల్హేర్ లో నో డ్యూ సర్టిఫికెట్ జారీ కోసం రూ. 15 వేలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటున్న కల్హేర్ మండల్ మహాదేవపల్లి కార్యదర్శి సి. ఉమేష్ ను రెడ్ హ్యాండ్ గా శు క్రవారం పట్టుకున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ఏసీబీ రేంజ్ అధికారి అనంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్హేర్ మండలం మాసాన్ పల్లి గ్రామంలో చేపల దుకాణం ఏర్పాటుకు బ్యాంకు నుండి రుణం పొందడానికి ఫిర్యాదు దారుడు నో డ్యూ సర్టిఫికెట్ మంజూరు కోసం మహాదేవపల్లి కార్యదర్శి ఉమేష్ ని సంప్రదించగా రూ. 15 వేలు లంచం డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో లంచం డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగిందన్నారు. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మహాదేవపల్లి కార్యదర్శి సి.ఉమేష్ ను అరెస్ట్ చేయడం



జరిగిందన్నారు. ఎవరైనా లంచం అడిగినచో తెలంగాణ హైదరాబాద్ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదుదారుని పేరు గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

జహీరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో విశ్వ మేధావి అసమానతలు లేని సమాజం కోసం అను నిత్యం పరితపించిన మహానేత భారత రాజ్యాంగాన్ని ప్రాణం పోసిన ఆర్థికవేత్తుడు న్యాయ రాజా నీతిజ్ఞుడు భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి అంటరాని తనంపై అలుపెరుగని పోరాటం చేసిన మహా మేధావి భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ ఆ మహనీయునికి 68 వర్ధంతి సందర్భంగా దిగ్వాల్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మండల కాంగ్రెస్



అధ్యక్షులు రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ జనార్ధన్, రామ్ చందర్ భీమ్ వంశీ, భార్గవి, మాధవి, అంబేద్కర్ సంఘం నాయకులు యాదగిరి, ప్రవీణ్, రాములు, వెంకన్న, అశోక్, ఓంకార్, ఆనంద్, అభిలాష్, మోహన్, పాఠశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నాచారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ని దర్శించుకున్న నాయకులు



జగదేవపూర్, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి)

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆర్య వైశ్య నాయకులు అయిత సత్య నారాయణ, ఉప్పల ప్రవీణ్ అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా నాచారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్యవైశ్య నాయకులు కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, రైతులు బాగుంటే దేశం బాగుంటుంది అని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలని, సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని వేడుకోవడం జరిగిందని అన్నారు.

## యువజన కాంగ్రెస్ లో నర్సారెడ్డి సత్తా



జగదేవపూర్, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి)

యువజన కాంగ్రెస్ జిల్లా కమిటీ లో డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి సత్తా చాటారని తన మద్దతుదారులే అధికంగా గెలవడం అభినందనీయమని జగదేవపూర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు లోకేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా నర్సారెడ్డి మద్దతుదారుడు అధ్యక్షుడుగా గెలుపొందడం అభినందనీయం అన్నారు. అలాగే గజ్వేల్ నియోజకవర్గం లో వివిధ మండలాల అధ్యక్షులు కూడా నర్సారెడ్డి మద్దతుదారులకు గెలిపించుకోవడం జరిగిందన్నారు. ధర్మారం గ్రామం చెందిన యువనేత క్రాంతికుమార్ జగదేవపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుక పోవడం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సబ్బండ వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.

# విలేకరులపై దురుసుగా ప్రవర్తించిన జోగిపేట సీఐపై చర్యలు తీసుకోవాల్సిందే

**-టియు డబ్ల్యూ జె జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**

**అందోలు, డిసెంబర్06 (ప్రజాజ్యోతి):**



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటనలో వెలుగు జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పట్ల దురుసుగా ప్రవర్తించిన జోగిపేట సిఐ అనిల్ కుమార్ పై, ఇతర పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని టి యు డబ్ల్యూ జే(ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ క్రాంతికి జిల్లా ఎస్పీ రూపేష్ కు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ సూచన మేరకు శుక్రవారం నాడు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయుడబ్ల్యూజే-ఐజేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లా పౌరసంబంధాల అధికారి పిలుపుమేరకే జిల్లా కేంద్రం నుంచి జోగిపేట నుంచి ఇతర ప్రాంతాల నుంచి మంత్రి పర్యటనను కవర్ చేసేందుకు మీడియా ప్రతినిధులు తరలి వెళ్లారని ఆయన అన్నారు. అయితే ఫోటో జర్నలిస్టులు ఫోటోలు తీస్తున్నప్పుడు జోగిపేట సీఐ అనిల్ కుమార్ అడ్డుకోవడమే కాకుండా దుర్భాషలాడారని ఇదంతా వీడియోలో స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. వెలుగు ఫోటోగ్రాఫర్ కృష్ణ ఎంతగా నచ్చ చెప్పినప్పటికీ వినిపించుకోకుండా అక్కడ ఉన్న ఇతర పోలీస్ సిబ్బందిని కూడా రెచ్చగొట్టడం బయటికి తీసుకెళ్లండి అంటూ హుకుం జారీ చేయడం జరిగిందన్నారు. మంత్రి పర్యటనకు బందోబస్తు కల్పించడంలో పోలీసులు ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారో, అదే ప్రోగ్రామ్ ను కవర్ చేసేందుకు జర్నలిస్టులు కూడా వచ్చారని పేర్కొన్నారు. తాము మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్టుగా, మీడియా ప్రతినిధులు పని లేక వచ్చినట్టుగా పోలీసులు వ్యవహరించిన తీరు దారుణమని అన్నారు. భవిష్యత్తులో పోలీసుల వైఖరి ఇలాగే ఉంటే కచ్చితంగా ప్రతిఘటిస్తామని, అడుగడుగునా నిరసన తెలియజేస్తామని యాదగిరి హెచ్చరించారు. తమ సంఘానికి ఉద్యమాలు చేయడం, ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగట్టడం కొత్త కాదని ఆయన గుర్తుచేసారు. జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ ఆధ్వర్యంలో తమ సంఘం జర్నలిస్టుల సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని తెలిపారు. అదే క్రమంలో జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేందుకు, జర్నలిస్టుల హక్కులను రక్షించేందుకు కూడా తమ సంఘం ముందుంటుందని వెల్లడించారు. అవసరమైతే ఐక్యంగా ఉద్యమించడానికి తాము సిద్ధమన్నారు. జిల్లా ఎస్పీని, జిల్లా కలెక్టర్ ను కలిసి ఇదే విషయాన్ని స్పష్టంగా తెలియజేశామని ఆయన వివరించారు. తక్షణమే బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు మాట్లాడుతూ జోగిపేట సీఐ వైఖరిని తీవ్రంగా ఖండించారు. అంతకుముందు ఇదే సమావేశంలో మరికొందరు జర్నలిస్టుల పట్ల కూడా డిఎస్పీ, సిఐలు దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు పోలీసుల వైఖరి మారకపోతే, తమ సంఘం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. వెలుగు స్టాఫ్ రిపోర్టర్ అజిత్ మాట్లాడుతూ పోలీసుల వైఖరిని ఎండగట్టారు డిపిఆర్ఓ ఆహ్వానిస్తేనే సమావేశానికి వెళ్ళామని పోలీసులు బయటకు నెట్టి వేసిన తీరు దారుణంగా, అవమానకరంగా ఉన్నదని ఆయన విమర్శించారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ సిద్ధిక్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, రాష్ట్ర నాయకుడు అన్వర్, టి యు డబ్ల్యూ జే (ఐజేయు) నాయకులు మసూద్ ఖాన్, రవి, ఈనాడు శీను, పాండు, దేవిడ్ దండు ప్రభు, సత్య నారాయణ, యాదగిరి, సతీష్,మురళి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా

**జహీరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )**

ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమేనా ప్రజా పాలన బిఆర్ఎస్ యువ నాయకుడు మొహమ్మద్ సోహెల్ ప్రభుత్వ అసమర్థత విధానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా అని బిఆర్ఎస్ యువ నాయకుడు మొహమ్మద్ సోహెల్ అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని అక్రమ అరెస్టుకు నిరసనగా కలవడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, కేసీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు చేస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. హరీష్ రావు తో సహా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ఎండక డుతున్న హరీష్ రావు పై ఇప్పటికే అక్రమ కేసులు పెట్టారని, ఎన్ని కేసులు పెట్టినా, అరెస్టులు చేసినా అదిరేది, బెదిరేది లేదన్నారు. ఫార్మా విలేజ్, హైడ్రా, రుణమాఫీ, రైతు భరోసా, 6 గ్యారంటీ లు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.



అక్రమ కేసులు పక్కన పెట్టి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అరెస్టు చేసి మూడు గంటలు దాటిన పోలీసుల నుంచి ఎలాంటి వివరణ లేకపోవడంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎదుట కార్యకర్తలతో కలిసి దేవేందర్ రెడ్డి బైఠాయించారు. పోలీసుల తీరును తప్పు పడుతూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఘనంగా జరుపుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**జహీరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )**



ఝరాసంగం మండల ఈదులపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని మంగళ వారం మండలంలోని ఈదులపల్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మొహమ్మద్ సుల్తాన్ సలావుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగం లో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఫీల్డ్అసిస్టెంట్.మౌలానా బేగరి. శ్రీనివాస్.బేగరి. పండు బిగరి జనార్ధన్ ఎర్రలా. ప్రైంకుమార్ ఎర్రల్ల. రాజు సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గొప్ప సమాజ నిర్మాణ స్థాపకుడు



**సిద్ధిపేట ప్రజాజ్యోతి :**

అంబేద్కర్ గొప్ప సమాజ నిర్మాణ స్థాపకుడు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిద్ధిపేటలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు ఓ ఒక్క వర్గానికో సొంతం కాదు అని ఆయన అందరివాడు అని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు హక్కులను తెలిపిన మహా నాయకుడు అని అన్నారు. ప్రజలకు రిజర్వేషన్లు హక్కులు కల్పించడమే కాకుండా విధులను కూడా సూచించారు అని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పల్లె తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం దళితుల అభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం కౌన్సిలర్ షాకీ ఆనంద్ రియాజుద్దీన్ ఆలకుంట మహేందర్ గయాజుద్దీన్ తప్పేట శంకర్ గేదహరి మధు ఫయాజ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



**సిద్ధిపేట ప్రజాజ్యోతి :**

పట్టణంలోని కేసీఆర్ నగర్ కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన కూరపాటి పుష్ప బాలరాజు దంపతుల పుత్రికయిన రుచిత వివాహ నిమిత్తం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం 50 కిలోల బియ్యాన్ని క్లబ్ చైర్మన్ లగిశెట్టి నరసింహులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చైర్మన్ లగిశెట్టి నరసింహులు మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దీకొండ మహేష్, ఇప్పకాయల శ్రీహరి, అరగొండ మల్లేశం, గడ్డమీద యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

**సిద్ధిపేట(దుబ్బాక)ప్రజాజ్యోతి :**

దుబ్బాక పట్టణంలోని డాక్టర్ బి, ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాల్వ లింగం సెక్రటరి ఆస రాజశేఖర్ , బావాజీ శ్రీనివాస్, బిపేట ప్రభాకర్, కౌన్సిలర్ అస యాదగిరి , కో ఆప్షన్ మెంబర్ అస స్వామి పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, తునీకి సురేష్, కాల్వ బలరామ్, పల్నాటి రాజు, ఆస బక్కులు,కాల్వ యాదగిరి , నారి నర్సింలు, లచ్చ పేట,నర్సింలు, బైండ్ల నారాయణ, బోరెం యాదగిరి, జీడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, డిసెంబర్ 6( ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన గుమ్మ కొండా రాములు అకస్మాత్తుగా మరణించాడు.మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్ మృతదేహంపై పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం మృతుని కుటుంబాన్ని 17000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారు భరోసా ఇచ్చారు. వారి వెంట గుమ్మ కొండా రాజు, చిక్కొండ అంజనేయులు,ముత్యాల రమేష్, ముత్యాల నరేష్, గుమ్మ కొండా వినయ్ , గుమ్మ కొంద ఎట్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తి దేశానికి ఆదర్శం

**- ఎమ్మార్పీఎస్ కే.టి.దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య**



**గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 06:**

కే.టి.దొడ్డి మండలం భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ స్ఫూర్తి దేశానికి ఆదర్శంగా నిలిచాయని కే.టి.దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శు క్రవారం కే.టి.దొడ్డి మండలకేంద్రంలోని, మరియు గువ్వలదిన్నె గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జంబయ్య మాట్లాడుతూ,, దేశంలో అనగారిన అట్టడుగున ఉన్నవర్గాల ప్రజలకోసం అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. ఆయన అందించిన ఫలాలే నేడు అట్టడుగు వర్గాలు అనుభవిస్తున్నాయని ఉన్నత పదవులను అధిరోహి స్తున్నాయని తెలిపారు. మనదేశంలో భారత రాజ్యాంగం ప్రకారమే ఏవిధులైన నిర్వర్తించాల్సి ఉందన్నారు. భారతదేశం ఉన్నంతకాలం బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచి పోయారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తాయప్ప, నక్కలి నర్సింలు, చిన్న వీరప్ప, నర్సిములు, గోపి,శివతదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో ప్రపంచ మృతిక ( నేల / భూమి ) దినోత్సవం

**జహీరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )**



మండల కేంద్రంలోని సిద్దాపూర్ రైతు వేదికలో ప్రపంచ మృతిక ( నేల / భూమి ) దినోత్సవం కార్యక్రమము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి వెంకటేష్ మాట్లాడుతూ నేల యొక్క భూసారాన్ని ఏ విధంగా కాపాడుకోవాలి అని రైతులకి సూచించడం జరిగింది. నేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన బాధ్యత, నేల కలుషితం కాకుండా సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం, నేల జీవ శక్తిని కొనసాగించాలి. విపరీతమైన రసాయన ఎరువులు, పురుగు మందులు, ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతోంది. నీటి నిలువ సామర్థ్యం, పోషకాల లభ్యత నేల స్వభావం బట్టి ఉంటుందన్నారు. మన మండలంలో నేలల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందన్నారు. దీనిని సరిచేయడానికి పచ్చిరొట్ట ( జీలుగ, జానుము మరియు పిల్లి పెసర) ఎరువులు వాడాలన్నారు. మన నేలల్లో సూక్ష్మపోషకాల లోపాలు కూడా ఉన్నాయన్నారు. వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడం వలన భూమి కోతకు గురి కాకుండా ఉంటుంది మరియు సారవంత మైన కర్బనా పదార్థాలు కొట్టుకపోకుండా ఉంటుంది అన్నారు. నత్రజని వాడకాన్ని సగానికి తగ్గించవచ్చన్నారు. దీని వలన ఖర్చు తగ్గడమేకాక నేలను పరిరక్షించవచ్చని అన్నారు. ఒక ఇంచు నేల ఏర్పడడానికి వందల సంవత్సరాలు పడుతుందన్నారు. 60 శాతం బోరుబావులు చాలా లోతునుండి నీళ్ళు తోడడం వల్ల లవణాలు పైకి వచ్చి నేలపై పొరగా ఏర్పడి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మన అందరి మీదే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సుకుమార్, పంచాయతీ కార్యదర్శి వీరన్న, రైతులు రాంరెడ్డి, భద్రారెడ్డి, మల్లారెడ్డి, నవీన్ పటేల్, సుభాష్ రెడ్డి, సంగమేష్, పాపన్న, బాబూమియ తదితులున్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి అంబేద్కర్ అందరివాడు

**- కొమ్ముల ప్రవీణ్ రాజ్ తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు**

**- బండారి సునంద్ ఆర్ఎస్పీటీం**

**గద్వాల్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 06:**



శుక్రవారం రోజున అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ,, ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలంటూ స్లోగాలు ఇస్తూ మాట్లాడడం జరిగింది అంటరానితనం. అసమానతలు వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు.నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుకు నడవాలని కోరడం జరిగింది.అదేవిధంగా ప్రతి ఒక్కరు అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశలను కొనసాగించాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్ కోరారు. అదేవిధంగా అంబేద్కర్ వర్ధంతిని మరియు జయంతి ని ఘనంగా నిర్వహించాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్ కోరడం జరిగింది. అదే విధంగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని కొందరికి మాత్రమే ఇవ్వలేదు అందరికీ ఇవ్వడం జరిగింది కాబట్టి అంబేద్కర్ కొందరువాడు కాదు అందరివాడు అనీ కొమ్ముల ప్రవీణ్ రాజ్ తెలిపారు. భారత రాజ్యాంగ ప్రదాత, దేశ పాలనా మార్గదర్శకాల విధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నేడు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు నిరుపమానం. ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ మన బడుగు బలహీనవర్గాల కోసం ఎంతో త్యాగం చేశారని బాబాసాహెబ్ త్యాగాన్ని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను ఫలం చేయాలని సునంద్ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో లాజర్, రాజారత్నం, సామెన్ ప్రకాష్, ప్రకాష్,ప్రెనిష్,రవి,ఎం యువరాజ్,ఆనంద్,ధని,జాషువా,ఎల్లా, మున్సిపాలిటీ ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి అక్టోబర్ 6( ప్రజా జ్యోతి):**



కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో గుమ్మకొండ చిన్న రాములు ఆకస్మాతుగా మృతి చెందాడు విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మృతుని కుమారుడు జలెందేర్ కు 3000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు.మృతుని కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వారి వెంట దేవాలయ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్,వైస్ చైర్మెన్ శ్యామ్ సుందర్ రెడ్డి , యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎముక శ్రీహరి, నాయకులు పెరుమాళ్ల శ్రీశైలం, మొక్తాల బాల్ జంగయ్య, కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య, డొక్కా జంగయ్య,నాప మల్లయ్య, కుమ్మరి శ్రీరాములు, ఎముక రాము, చిక్కొంద శ్రీశైలం, డొక్కా బాల్ రాజ్,గుమ్మకొండ వెంకటయ్య, ఎముక జంగయ్య, పిప్పల్ల బుచ్చయ్య, పెరుమాళ్ల ఆంజనేయులు, గుమ్మకొండ నిరంజన్, గుమ్మకొండ ప్రభాకర్, గుమ్మకొండ మల్లేష్,గుమ్మకొండ నితిన్,మొక్తాల పవన్,తోటపల్లి నర్సింహా,డొక్కా శ్రీశైలం, తోటపల్లి యశ్వంత్, గుమ్మకొండ శివ తదితరులు పాల్గొన్నారు.

# యోగ మానవ జీవన వేదం





**-జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కాసిం బెగ్**

**సంగారెడ్డి ,డిసెంబర్ 6, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ సహకారముతో "ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో" భాగంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కాసిం బెగ్ మాట్లాడుతూ యోగ మానవ జీవన వేదమని, ప్రతిరోజు యోగ మరియు ప్రాణాయామము చేయడం వల్ల శారీరిక ఆరోగ్యముతో పాటు మానసిక వికాసము కూడా కలుగుతుందని తెలిపినారు. ప్రపంచానికి యోగాలో భారత దేశము గురువని, అందుకే ప్రతి సంవత్సరం జూన్లో ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నామని, యోగ వల్ల ప్రపంచంలో భారత కీర్తి ప్రతిష్టలు పెరగడమే కాకుండా భారత ప్రజల యొక్క జీవన విధానాన్ని ప్రపంచ ప్రజలు అనుసరించడానికి అవకాశం ఏర్పడిందని, ప్రపంచంలో అనేక దేశాలు భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, యోగా వంటి వాటిని అనుసరించడానికి ప్రయత్నం చేస్తున్నారని, అది మన భారతదేశానికి గర్వించదగిన విషయమని తెలిపినారు. భారతదేశ పూర్వికులు భారతీయులకు అందించిన ఒక అపూర్వమైన శక్తి ,మానవ జీవితాన్ని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి కావలసిన ఒక శక్తివంతమైన ఆయుధము యోగా అని తెలిపినారు. యోగా అనేది ఆరోగ్యకరమైన మనస్సును లక్ష్యంగా చేసుకొని నిర్వహించే జీవన విధానం అని, ప్రతిరోజు యోగా చేయడం వల్ల శరీరానికి రక్తప్రసరణ సక్రమంగా జరిగి రక్తపు పోటు తగ్గించడానికి అవకాశం ఉందని, దీనివల్ల శరీరము మరియు మనసును అదుపులో పెట్టుకుని సక్రమ జీవన విధానాన్ని మనము అనుసరించ డానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపినారు. కళాశాలలో అధ్యా పకులు, విద్యార్థిని, విద్యార్థులచే యోగా మరియు ప్రాణాయామాన్ని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశ్విని చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అనిత అబ్రహం, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వాణి, ఇతర సీనియర్ అత్యాపక బృందము మరియు అధ్యాపకేతర బృందము, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లో తీసుకెళ్లే బాధ్యత యువతరానిదే

**-కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్ పల్లి, డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి) :**

అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువతరానిపై ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం షేర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ మనువాదం, మతోన్మాదానికి వ్యతిరేఖంగా అంబేద్కర్ తన జీవితాంతం పోరాటం చేశారని కొనియాడారు. బ్రాహ్మణ ఆధిపత్య భావజాలాన్ని ఎదురించి మహాద్ చెరువు పోరాటం చేసి ప్రజలకు త్రాగు నీరు అందించారని అన్నారు. అంబేద్కర్ ఆశయా సాధనకోసం నిరంతరం రాజ్యాంగ బద్ధమైన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, మేకల మైకల్, రఘునందన్ బాబు, బాబురావు, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సరైన పోషకాహారం తీసుకుని మంచి ఆరోగ్యంతో పాటు విద్యను అభ్యసించి ఉన్నత అభివృద్ధి సాధించాలి

**-జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని కే లలిత కుమారి**

**సంగారెడ్డి ,డిసెంబర్ 6, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఈరోజు సంగారెడ్డి మహిళ పోలీస్ స్టేషన్ ను కిశోర బాలికలు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని కే లలిత కుమారి మాట్లాడుతూ బాలికలు శిశు సంక్షేమ శాఖ నుంచి అందిస్తున్న సేవలను మరియు అవగాహన కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం అని తెలియజేయడం జరిగింది. సరైన పోషకాహారం తీసుకుని మంచి ఆరోగ్యంతో పాటు విద్యను అభ్యసించి ఉన్నత అభివృద్ధి సాధించాలని సూచించారు. హెల్ప్ లైన్ నెంబర్స్ 1098 ,181 ని అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు. ఇదే కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ ప్రమీల మాట్లాడుతూ వారు చేస్తున్న సేవలను మరియు చట్టాలను ,శిక్షలను వివరించారు. 18 సంవత్సరాలలోపు బాల బాలికలు విద్య మీద దృష్టి పెట్టాలి అని సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా వుండాలి అని తెలియ జేశారు. 100 నెంబర్ నీ ఉపయోగించుకోవాలి అని సూచించారు. భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సునీత బాయ్, జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయ కర్త పల్లవి , సఖి కల్పన, స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు,భరోసా సమన్వయ కర్త దేవా లక్ష్మి,పోలీస్ ఉమెన్ శాఖ సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని కె లలిత కుమారి మరియు విద్యార్థినులు భరోసా సెంటర్ సందర్శించడం జరిగింది.

# విజయాలకు అధిపతి విజయ గణపతి

**- ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**



**కూకట్ పల్లి, డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ లోని విజయ గణపతి దేవాలయ కమిటీ చైర్మన్ రాకేష్ దంపతుల ఆహ్వానం మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్థంభ ప్రతిష్ట పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ విజయ అంటే విజయం సాధించడమని అర్థమని, ఈ రూపంలో వినాయ కుడిని కొలిస్తే భక్తులకు ఎదురే ఉండదని అంటారని, అనుకున్న పనులు ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా చక్కగా పూర్తయి పోతాయని అన్నారు. అలాగే, ఈ రూపంలోనున్న వినాయకు డిని కొలిస్తే బాధల నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని అన్నారు. బుద్ధికి, సిద్ధికి నాధుడని, సకల విఘ్నాలకి వినాయకుడు అధి నాయకుడని, చదువు, జ్ఞానానికి, విజయానికి ప్రతీకగా, వరసిద్ధప్రదాత వినాయకుడన్నారు. వినాయకుడి కృప ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్టులు

**సంగారెడ్డి డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

బిఆర్ఎస్ పార్టీ నేతల పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనల పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం రాయికోడ్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు బయలుదేరుతుండగా స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. వారిలో పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విఠల్, ఉపధ్యక్షులు మల్లేష్ యాదవ్, యూత్ అధ్యక్షులు అంజి ముదిరాజ్, కాశి బసవరాజ్ పాటిల్, తమ్మలి రాజు తదితరులు ఉన్నారు.




## రాజ్యాంగాన్ని రచించి స్వేచ్ఛ స్వాతంత్రాన్ని అందించిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**-బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాందూరి నరేంద్ర ఆచార్య**



బాలానగర్, డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి) : స్వతంత్ర భారతదేశం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతిని లక్ష్యంగా ఉంచుకుని రాజ్యాంగాన్ని రచించి, స్వేచ్ఛను స్వాతంత్ర్యాన్ని మనకు అందించిన మహామేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ అని బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తాందూరి నరేంద్ర ఆచార్య అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడా లో ఉన్న ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరి రక్షణే తమ ప్రధాన ధ్యేయమని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను గృహ నిర్బంధం చేయడం ద్వారా రాజ్యాంగ పరిరక్షణకు విరుద్ధంగా వ్యవహరి స్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైడబ్ల్యూఏ నాయకులు ప్రభాకర్ , సుధా ,సదా నాంద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలలో భాగంగా 129 డివిజన్ సూరారంలో కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా 129 డివిజన్ సూరారం గ్రామ పరిధిలో కృష్ణ నగర్ లో నిర్వహించిన జెండా ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న పరిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ శాల్వాతో సత్కారించి ఎనుముల రేవంత్ రెడ్డి హయాంలో అందిస్తున్న గృహజ్యోతి పథకం, 500 రూ గ్యాస్ సిలిండర్ వంటివి పేదప్రజలకు అండగా నిలుస్తుంది రేవంత్ సర్కార్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ – కార్పొరేటర్ పాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, వెంకటేష్, రజాక్, శ్రీశైలం యాదవ్, కృష్ణారెడ్డి, శివ నాయక్, అబ్బు, సజ్జు, బబ్లు, జగన్, శివ, గురు, షఫీ మరియు మహిళ నాయకురాలు అన్నపూర్ణ, అంజలి, మౌనిక, పవని, ఈశ్వరి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐటెల్ ఐకాన్ 3 స్మార్ట్‌వాచ్ విడుదల

**- 70 శాతం డిస్కౌంట్‌తో కేవలం రూ.1699 కే**

**- ఫిట్‌నెస్, ఫ్యాషన్ ప్రియులే లక్ష్యం**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి): భారత్‌లో ప్రముఖ టెక్నాలజీ బ్రాండ్ ఐటెల్ తన ప్రీమియం స్మార్ట్‌వాచ్ 'ఐకాన్ 3'ని విడుదల చేసింది. ఇది ఫిట్‌నెస్, ఫ్యాషన్ ప్రియులను ఎంతగానో ఆకట్టుకోనుంది. ఆకర్షణీయమైన డిజైన్, హెల్త్ పర్సన్ ఫీచర్లతో తీర్చిదిద్దబడింది. ఈ స్మార్ట్‌వాచ్ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉంది.ఫిట్‌నెస్, ఫ్యాషన్ ప్రియులకు మరింత సులభంగా అందుబాటులో ఉంటుంది.ఈ స్మార్ట్‌వాచ్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లో 70 శాతం డిస్కౌంట్‌తో కేవలం రూ.1699 కే పొందవచ్చు.ఈ ఆఫర్ పరిమిత కాలం మాత్రమే ఉంటుంది.మీరు ప్రీమియం స్మార్ట్‌వాచ్‌ను అత్యుత్తమ ధరలో కావాలనుకుంటున్నారా అయితే, ఇంకెందుకు ఆలస్యం,మీరు ఐటెల్ ఐకాన్ 3 స్మార్ట్‌వాచ్‌ను ఎంపిక చేసుకోండి. ఎందుకంటే, ఇది పెద్ద 2.01 అంగుళాల అమోలెడ్ డిస్ప్లే, ఆల్వేస్ ఆన్ డిస్ప్లే ఫీచర్‌తో కలదు. మీ విజువల్ అనుభవానికి వన్నె తెస్తుంది. ఇది ఆధునిక సాంకేతికతను సొగసైన,స్టైలిష్ డిజైన్‌తో ఏ సందర్భానికైనా సరిపోయే ఫ్యాషన్ యాక్సెసరీగా నిలుస్తుంది.150 కస్టమైజ్ చేయగల వాచ్ ఫేస్‌లు, సింగిల్ చిప్ బ్లూటూత్ కాలింగ్,మెను యాక్సెస్ కోసం రొటేటబుల్ క్రౌన్ ఉంటుంది.పవర్ బటన్‌గా ఒక సైడ్ కీ కలిగి ఉంది. ఈ ఫీచర్లతో ఇది ఎంతో ఆకర్షణీయంగా ఉంది.ఐటెల్ బ్రాండ్ గత 16 సంవత్సరాలుగా స్థిరంగా ఉంది. ఇది ప్రతి ఒక్కరికి




విశ్వసనీయ స్మార్ట్ లైఫ్ బ్రాండ్‌గా కొనసాగుతుంది.ఎంజాయ్ బెటర్ లైఫ్ అనే దాన్ని బ్రాండ్ తత్వంగా స్వీకరించింది.అందరికి బడ్జెట్ ఫ్రెండ్లీ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.సాంకేతికత, కనెక్టివిటీని వినియోగదారులకు చేరువ చేస్తూ.. ఐటెల్ టెక్నాలజీని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తుంది.16 సంవత్సరాల అనంతరం ఐటెల్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 50 పైగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో తన ఉనికిని విస్తరించింది.ఐటెల్ ఉత్పత్తులలో ఫీచర్ ఫోన్లు, స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, యాక్సెసరీస్, ఎలక్ట్రానిక్స్, స్పీకర్లు, హోమ్ అప్లయన్స్‌లు ఉన్నాయి.

# భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్

**-దేశానికి చేసిన సేవలు ఎంతో గొప్పవని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య .**

శంకర్ పల్లి డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి) పట్టణ కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శాసనసభ్యులు కాలే యాదయ్య మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేయాదయ్య మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ డా.బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాయడంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎంతో శ్రమించారన్నారు. రిజర్వు బ్యాంక్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి దేశ స్థిరమైన ఆర్థిక వ్యవస్థకు గట్టి పునాదులు వేశారని గుర్తు చేశారు. అలాగే అనేక ఉద్యమాలు చేసి సామాజిక న్యాయం అలుపెరుగని పోరాటం చేశారు. ముఖ్యంగా మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడిన బహుముఖ ప్రజ్ఞశాలి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్,



వైస్ చైర్మన్, వెంకట్రామరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి,రవీందర్ రెడ్డి, కావలి గోపాల్, నజురుద్దీన్, హుస్సేన్, కాశేటి మోహన్,గోపాల్ రెడ్డి,రాజు,పట్టణ కౌన్సిలర్లు, శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి, అశోక్, సంధ్యారాణి అశోక్, పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు... విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి...

**-అంగన్వాడి కేంద్రాలలో యూనిఫార్మ్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్...**

బాలానగర్, డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి) : విద్యార్థిని విద్యార్థులు విద్యను పరిపూర్ణంగా అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలైన నేతాజీ నేతాజీ కాలనీ, శివ శంకర్ నగర్ కాలనీ, జింకలవాడ లోగల అంగన్వాడి కేంద్రాలలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కుత్బుల్లాపూర్ ప్రాజెక్ట్, ఎర్రగడ్డ సెక్టార్ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలలో మూడు, నాలుగు సంవత్సరాలు పైబడిన చిన్నారులకు ఐసిడిఎస్ ఆఫీసు ద్వారా అందించిన రెండు రకాల యూనిఫార్మ్స్, బుక్కుల రాక్, రౌండ్ టేబుల్ రెక్టాంగిల్, టేబుల్ ప్లే మ్యాట్స్ నీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చేతుల మీదుగా అంగన్వాడి కేంద్రాలకు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ చిన్నారులకు కావలసిన పలకలు, బ్యాగ్స్ నా సొంత నిధులతో అందిస్తానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్



సూపర్వైజర్ శోభారాణి, అంగన్వాడీ టీచర్స్ స్రవంతి, రేణుక, తల్లిదండ్రులు తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, బాగయ్య, రాజు, సురేష్, ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్**

**- బిజెఆర్ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు**

**చేవెళ్ల డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):**

అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని బి జె ఆర్ పారామెడికల్ కళాశాలలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను చేవెళ్ల నగర కార్యదర్శి మైపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల అధ్యాపకులు నర్సింగ్ రావు శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ మేధావి బిఆర్ అంబేద్కర్ అని విద్యార్థి దశ నుంచి అనేక అవమానాలు భరిస్తూ ఉన్నత చదువులు చదివి పేదల పాలిట ఆశాజ్యోతి గా గెలిచారన్నారు. అంబేద్కర్ దేశానికి సుస్థిరమైన రాజ్యాంగాన్ని అందించారన్నారు. భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారన్నారు. దేశంలో ఉన్నటువంటి



ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని నాయకుడిని ఎన్నుకునే విధంగా ఓటు హక్కును కల్పించారని దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధిలో పాల్పంచుకోవడానికి తన వంతుగా కృషి చేశారన్నారు. దేశంలో ఉండే విద్యాశాఖ న్యాయశాఖ పోలీస్ వ్యవస్థ వైద్యులు ఏ విధంగా పనిచేయాలని మనకుండే హక్కుల గురించి తెలియజేస్తూ రాజ్యాంగంలో రచించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నితీష్ రెడ్డి, హరికృష్ణ, ప్రేమ్ కుమార్, శివ శంకర్, ఆకాష్, వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటి ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఘన విజయం



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6(ప్రజా జ్యోతి )**

హిందూస్తాన్ మెషిన్ టూల్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ తరుపున పోటీ చేసి గెలుపొందిన కూన శ్రీశైలం గౌడ్ హెచ్ఎంటి తెలంగాణ యూనియన్ సుదర్శన్ రావుపై విజయం సాధించిన కూన శ్రీశైలం గౌడ్. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి శ్రీనివాస్ రెడ్డి, పి శ్రీశైలం, సత్యనారాయణ, శ్రీహరి, లక్ష్మణ్ జి, శ్రీనివాస్ నాయక్, లచ్చయ్య, కేశవ చారి, రవీంద్ర కుమార్, మోహన్ రెడ్డి, రాంబాబు, అంజయ్య, ఎస్ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవలలో: పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**శంకర్ పల్లి డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ నుండి మంజూరైన సిసి రోడ్లు, డ్రైనేజీ ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపన కార్యక్రమం పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 21 కోట్ల 41 లక్షల నిధులతో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పనులు చేయడం జరిగింది, అంతేకాక కొన్ని పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అని అన్నారు,రాష్ట్రంలోనే శంకర్ పల్లి పట్టణం అగ్రగామిగా నిలుపుతానని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్, వెంకట్రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి,రవీందర్ రెడ్డి, కావలి గోపాల్, నజురుద్దీన్, హుస్సేన్, కాశేటి మోహన్,గోపాల్



రెడ్డి,రాజు,పట్టణ కౌన్సిలర్లు, వై ప్రకాష్ గుప్తా శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి, అశోక్, సంధ్యారాణి అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకరయ్య శీను మహిళ సంఘాల ఆడపడుచులు స్థానిక ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్ లో ఘనంగా 18వ మహా పడిపూజ



**మేడిపల్లి( ప్రజాజ్యోతి) :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో 18వ మహా పడిపూజ యాస రవీందర్ రెడ్డి నిర్వహించగా బ్రహ్మ శ్రీ శ్రీ సత్యప్రియ గురు స్వామి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమం పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్లకు చెందిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి హోమం, అష్టకలశాభి శేఖాలు నిర్వహించి,అయ్యప్ప నామ స్వరణం చేస్తు కన్నుల పండువగా నిర్వహించారు.

## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

**- నూతనంగా ఎన్నికైన వారికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6(ప్రజా జ్యోతి )**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ యువజన అధ్యక్షులు మౌనిష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, ఉపాధ్యక్షురాలు దప్పు పావని, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు హరి, 126 డివిజన్ అధ్యక్షులు వేణు గౌడ్, 127 డివిజన్ అధ్యక్షులు సోహెల్, 128 డివిజన్ అధ్యక్షులు బాలు, 129 డివిజన్ అధ్యక్షులు శివ, ఉపాధ్యక్షులు గురు మరియు షఫీ, 130 డివిజన్ అధ్యక్షులు సందీప్, ఉపాధ్యక్షులు శ్యామ్, 131 డివిజన్ అధ్యక్షులు అజీజ్ శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నా శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగా రావు , పద్మ రావు, భాస్కర్ రెడ్డి, హరికిరణ్, జీవన్ రెడ్డి, బెల్లం షామెల్, ఎం నర్సాగౌడ్, గుంజ శ్రీనివాస్, చాంద్ పాషా, పి



గోపాల్, నరేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, బి. టి శ్రీనివాస్, నాగిరెడ్డి, శ్రీశైలం యాదవ్, జగన్ మరియు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వ్యక్తి కాదు శక్తి ఆ శక్తి మళ్ళి పుట్టాలి

**–నాని భానుప్రసాద్ MSF రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు**

**శంకర్ పల్లి డిసెంబర్ 6( ప్రజా జ్యోతి )**

శంకర్పల్లి మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ మహేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు నర్సింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొల్లారం వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ బండ నర్సింహా,MSF రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్, పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమనువాదపు సంస్కృతిని మంటల్లో కాల్చి కులరక్కసి మూలాలను నిలువున చీల్చిసమానత్వ సాధనకు మీ స్వేదం చిందించి మానవత్వ విలువలను మాకందించిన అంబేద్కరుడా ఇదే మీకు వందనంవ వర్ధంతి సందర్భంగా మహనీయునికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పట్నం మోహనరెడ్డి, కవేలి జంగారెడ్డి, రాంరెడ్డి గార్లు, మల్లేష్,నాని మహేష్, శ్రీనివాస్,బిక్షపతి, శ్రీనివాస్,తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించి,

# కార్మిక బాంధవుడు అంబేద్కర్

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి**
**- అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన సిపిఐ నాయకులు**



**చేవెళ్ల డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):**

కార్మికుల బాంధవుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి మాట్లాడుతూ... కార్మికుల హక్కులకై అంబేద్కర్ కృషి చేశారన్నారు. కార్మికుల పని వేళలను 12 గంటల నుంచి 8 గంటలకు తగ్గించాడన్నారు. సమాన పనికి సమాన వేతనం అని, కనీస వేతనాల చట్టం, ఉద్యోగుల వేతన సవరణ చట్టం, భారత కర్మాగారాల చట్టం, కార్మికుల పరిహార చట్టం, కార్మికుల రక్షణ చట్టం, ప్రసూతి ప్రయోజనాల చట్టం, కార్మిక రాజ్య బీమా(ఈఎస్ఐ) చట్టం, మహిళలు, బాల కార్మికుల రక్షణ చట్టం,వేతనంతో కూడిన సెలవులు, సామాజిక భద్రత. కార్మికుల కోసమే ఇండిపెండెంట్ లేబర్ పార్టీ పెట్టిన తొలి భారతీయ నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి సత్తి రెడ్డి, బికేఏంయు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, గీత పని బాల సంగమ కార్యదర్శి కృష్ణ గౌడ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు

**- ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి**

**చేవెళ్ల డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):**



అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ దేశ భవిష్యత్తు పునాదుల కోసం ఆయన ఎంతో చెమటోడ్చి భారతదేశానికి ఒక దిక్సూచిని అందించిన మహానుభావుడు అని కొనియాడారు.ఆయన కల్పించిన హక్కుల ద్వారానే ఈ దేశంలో అందరికీ సమన్యాయం పొందేందుకు వీలు పడిందని గుర్తుచేశారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ అడుగుజాడల్లో నేటితరం యువత నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు. మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ వాజిద్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి వినోద్, యు.వెంకటేష్, ఖాజమోనొద్దీన్, వై రామచంద్రయ్య, ఎండీ హనీఫ్, ఎండీ ఫహీం, బుర్ల మాణిక్యం, యు రవీందర్ బీరప్ప, చాకలి వెంకటేష్, ఎర్రవల్లి ప్రభాకర్, దుర్గేశ్ ఎండీ ఛాన్పాషా, వై సుధాకర్, చిన్న ఖాజమీయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ సేవలు హర్షణీయం

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6(ప్రజా జ్యోతి )**



ఎం.పి పి. ఎస్ పాఠశాలలో హ్యాండ్ రైటింగ్ శిక్షణా శిబిరాన్ని సందర్శించిన మండల విద్యాధికారిని జెమిని కుమారి జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ సామాజిక సేవలు అభినందనీయం. చక్కని చేతిరాత విద్యార్థులకు మంచి మార్కులను సాధించి పెడుతాయని, ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తాయి అని కుత్బుల్లాపూర్ మండల విద్యా శాఖ అధికారిని అన్నారు. ఎం.పి.పి. ఎస్ గురుమూర్తి నగర్ లో వారం రోజుల నుండి జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శిక్షణా శిబిరాన్ని శుక్రవారం సందర్శించి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆఅందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో. ఇలాంటి ఉచిత చేతిరాత శిక్షణ శిబిరాలు నిర్వహించడం హర్శించ దగిన విషయం అని అన్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని నిర్వహించిన ఆ సంస్థ డైరెక్టర్ వంపు.మల్లయ్య ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, పి.ఆర్. టి. యు. టి . ఎస్ జాయింట్ సెక్రటరీ రాఘవేందర్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, ఉపాధ్యాయులు ధనరాజ్, దివ్య, రుఖయా విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించిన

**- కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హామీ పటేల్**

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):**



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ లో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సిద్దిక్ నగర్ లో గల అంబేద్కర్ కూడలి నందు గల అంబేద్కర్ విగ్రహానికి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ హామీ పటేల్ మాట్లాడుతూ,స్వశక్తితో ఎదిగిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగ ప్రదాత అని,బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచి వారి అభ్యున్నతి కొరకు అహర్నిశలు కష్టపడిన మహోన్నతుడని పేర్కొన్నారు.ఆ మహనీయుడు కష్టపడి, ఎదిగిన తీరు ఎంతోమంది యువతకు ఆదర్శంమని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటుగా స్థానిక సీనియర్ నాయకులు నందు,సిద్దిక్ నగర్ బస్తీ అధ్యక్షులు కే బసవరాజు,లక్ష్మి బాయ్,విజయ్,వినోద్ యాదవ్, యం శ్రీను, రవి,సదర్ సాయి, సదర్ రాము, గణపతి, బుడుగు తిరుపతి రెడ్డి, పెద్ద రవి, కే. రవి, బళ్ళు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించిన సిపిఐ నాయకులు రామకృష్ణ

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.ప్రపంచ మేధావి.68వ వర్ధంతి సందర్భంగా. ఇజ్జత్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన సిపిఐ రామకృష్ణ. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం కుల వ్యవస్థ అంటరానితనం అస్పృశ్యత కోట్లాది జీవితాలను మానసీయ ఉందాలను నిరాకరించాయి ఇలాంటి వివక్షపూరిత సమాజంలో పుట్టిన ధ్రువతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత జాతులను కులం పేరుతో మంచినీటికి దూరంగా ఉంచిన అగ్రకుల సమాజానికి వ్యతిరేకంగా మహారాష్ట్రలో నాసిక్ ప్రాంతంలో మహద్ చెరువు పోరాటం అందరి దృష్టిని మళ్లించింది అని ఆయన అన్నారు. భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని హరోరాత్రులు కష్టించి భారతదేశానికి. రాజ్యాంగాన్ని అందించిన. ప్రపంచ మేధావి.75 వసంతాలు పూర్తి చేసుకున్నప్పటికీ. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వాలు.పైపెచ్చు భారత రాజ్యాంగాన్ని మార్చుతామని. వంకర మాటలు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం భారత ప్రజల పౌరుల ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు..ఈ కార్యక్రమంలో. ఎస్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**
**- మండల బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు**

**యాచారం, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):**



మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. హరీష్ రావు, పాడి కౌశిక్ రెడ్డి అరెస్టుకు నిరసనగా చలో ట్యాంక్ బండ్ ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం నిరసనలో పాల్గొనేందుకు వెళ్తున్న మండల బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడారు. ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలను పోలీసులచే అరెస్టులు చేయిస్తుందని బిఆర్ఎస్ నేతలపై అక్రమ ఆరెస్టులకు పాల్పడుతూ అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని అన్నారు. అక్రమ నిర్బంధాలు, కేసులు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ మార్పు రాలేదని విమర్శించారు. అరెస్టు అయిన వారిలో మండల నాయకులు చిన్నోళ్ల యాదయ్య, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఖాజు మొహమ్మద్, మండల యూత్ అధ్యక్షులు జానీ, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్, పోలే జంగయ్య, చిన్నోళ్ల శివ, చెవుల శివ తదితరులు ఉన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతంచేయాలి ఇంజనీరింగ్ ,విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ,డిసెంబర్ 06, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతంచేయాలని ఇంజనీరింగ్ ,విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూల్స్, కళాశాలలు, కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు),సాంఘీక సంక్షేమశాఖ, ,గిరిజన సంక్షేమశాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ వసతి గృహాలలో మౌలిక వసతుల అభివృద్ధి పై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, టీడబ్ల్యూఈఐడీ ఇంజనీరింగ్ అధికారులు ,వసతి గృహ అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాటాడుతూ , ప్రతీ విద్యాసంస్థలో తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికలను సమర్పించాలన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన పనుల వివరాలను సమర్పించాలని వసతిగృహ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, టీడబ్ల్యూఈఐడీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంకా పూర్తి కాలేని పనులను గుర్తించి, వాటి ప్రాధాన్యతను బట్టి నివేదికలు తయారు చేయాలని సూచించారు.పాఠశాలల్లో జరిగిన మరమ్మతులు నివేదిక లు అందించాలని తెలిపారు . కొన్ని పాఠశాలల్లో రిపేర్లు ఇంకా మిగిలి ఉన్నాయని గుర్తించి, వాటిని సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో నీటి సరఫరా, మరుగుదొడ్లు, భవనాలు, విద్యుత్ సరఫరా వంటి అంశాలను పరిశీలించి వాటి మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వసతిగృహాల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని ఆదేశించారు . భోజనం నాణ్యతను పరిశీలించడానికి అధికారుల తరచు సందర్శనలు చేయాలని సూచించారు. వసతిగృహాల్లో శుభ్రత పట్ల నిర్లక్ష్యం వహించ ్వద్దని ప్రతి రోజు శుభ్రతను పరిశీలించాల్సిన బాధ్యత ఎంపీడీవోలకి, గ్రామ పంచా యతీ సెక్రెటరీలకు ఉందని ఆమె స్పష్టం చేశారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చిమొక్కలు, చెత్త,, అపరిశుభ్రతను తొలగించాల్సిన భాద్యత ఎంపీడీఓలు,పంచాయతీ సెక్రిటర్లదేనని కలెక్టర్ స్పష్టం చేశారు . ఈ పనిని పంచాయతీరాజ్ అధికారులు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుల సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా శానిటేషన్ అంశంపై సచివాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆమె సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,ట్రైనీ కలెక్టర్ మనోజ్ , ఈ ఈ పి ఆర్ జగదీష్ , డి ఇ ఓ వెంకటేశ్వర్లు ,వెనుకబడినతరగతుల సంక్షేమశాఖ జగదీశ్ ,ఆర్ సి లు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# హరీష్ రావు కౌశిక్ రెడ్డిల అరెస్టు అప్రజాస్వామికం

- రానున్న రోజుల్లో సీఎంకు ప్రజల బుద్ధి చెప్తారు
- హామీల అమలుపై ప్రశ్నిస్తే అరెస్టు చేయడం సిగ్గుచేటు
- చేవెళ్ల బిఆర్ఎస్ నాయకులు కర్నె శివప్రసాద్,పెద్దోళ్ల ప్రభాకర్

**చేవెళ్ల డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల కోసం బిఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తే అరెస్టు చేయడం అప్రజాస్వామికమని చేవెళ్ల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. బిఆర్ఎస్ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అరెస్టుకు నిరసనగా చేవెళ్లలో బిఆర్ఎస్ నాయకులు సిద్ధమవుతుంటే పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ మాజీ మంత్రులను ఎమ్మెల్యేలను అరెస్టు చేసిన రేవంత్ రెడ్డికి రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ప్రశ్నించే గొంతులను అరెస్టుల ద్వారా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికమని, మా పార్టీ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం మొదలైందన్నారు.బిఆర్ఎస్‌తో పెట్టుకుంటే రానున్న రోజుల్లో తగిన మూల్యంగా చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బేగరి నర్సింలు, మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ గని, మాజీ ఎంపిటిసి ఎల్లన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# ఆసుపత్రి వెళ్లిన టైం లో ఇంట్లో దొంగతనం

- 25 తులాల వెండి నగలు 30000 నగదు

**శంకర్ పల్లి డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్వర్తి గ్రామంలో గురువారం మద్య రాత్రి గుర్తు తెలియని దొంగలు ఎల్వర్తి గ్రామంలో తమ్మాలి రామ లక్ష్మయ్య అనే వ్యక్తి ఇంట్లో దొంగతనం జరిగినది.అని ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కుటుంబీకులు ఆసుపత్రి నిమిత్తమై ఇంటికి తాళం వేసి శంకరపల్లి వచ్చి , చికిత్స తరువాత ఊరికి వెళ్ళి చూడగా తలుపులు తెరిచి ఉండటం చూసి ఇంట్లో బీరువా కూడా పగలగొట్టి ఉండటంతో 30 వేలు 25 తులాల వెండి గొలుసులు మరియు నాలుగు మాసాల బంగారం పోయినట్లుగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు.మరియు క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీం, సిసిఎస్ అధికారులు కూడా నేర స్థలాన్ని పరిశీలించినారు.



# బీఆర్ఎస్ నాయకులను ముందస్తు గా అరెస్ట్ చేసిన పోలీసులు



**కల్హే ర్ 6 డిసెంబర్ ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలో ని కల్హేర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ముందస్తుగా బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టుకు నిరసన గా తెలపడానికి తమ ప్రముఖ నాయకులు హైదరాబాద్ వెళుతున్న సమయంలో అరెస్టు చేసి కల్హే ర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్ట్ అయినా ప్రముఖ నాయకులలో మండల పార్టీ అధ్యక్షుడు రాంసింగ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, మాజీ ఎంపీటీసీలు సంగప్ప, శ్రీనివాస్ గౌడ్, నారాయణ, నరసింహ గౌడ్, విట్టల్ సంగయ్యలు అరెస్టు అయిన నాయకులలో ఉన్నారు.

# సమానత్వమే -సనాతన ధర్మం

**-దళిత సామాజిక వర్గానికి చెందిన 108 మంది ముత్తైదువలకు సువాసి నులకు పాదపూజ**

**-తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ శంకర్ స్వామీజీ**

**బషీరాబాద్ డిసెంబర్ 06 ప్రజా జ్యోతి**



బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన శ్రీ మానికేశ మహసంస్థానము పీఠాధిపతి తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అయిన పరమ పూజ్య శ్రీ శ్రీ శంకర్ స్వామీజీ ఆధ్వర్యంలో డిసెంబర్ 8 ఆదివారం రోజు ఉదయము 9:30 నిమిషాలకు తాండూర్ తులసి గార్డెన్ సమానత్వమే -సనాతన ధర్మం దళిత సామాజిక వర్గానికి చెందిన 108 మంది ముత్తైదువులకు సువాసి నూలకు పాదపూజ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంలో శంకర్ స్వామీజీ మాట్లాడుతూ సనాత ధర్మంలో కులభేద లేకుండా, జాతిభేదాలకు తావు లేదని సర్వ సమానత్వమే సనాత ధర్మం అని నిరూపించేందుకు ఇట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని మరియు గోవు పూజ యజ్ఞం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమానికి దళిత కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

# వివాహ వేడుక లో పాల్గొన్న మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు

**దోమ డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి) :**



మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ వాస్తవ్యులైన మూలింటి చెన్నయ్య కూతురి వివాహ మహోత్సవ వేడుక కార్యక్రమం శుక్రవారం నాడు దిర్సంపల్లి పటేల్ గార్డెన్ లో జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ బ్యాగరి శ్రీనివాస్,కొండ యాదయ్య,మూలింటి శ్రీనివాస్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తాండూరు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-వినాయక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**తాండూర్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి :**

తాండూరు పట్టణంలోనే కనివిని ఎరగని రీతిలో నిర్మించిన వినాయక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డిల తో కలిసి శుక్రవారం రోజు ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను వారు పరిశీలించారు. అనంతరం తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ దంపతులతో కలిసి ఆసుపత్రిలో అందించే వైద్య సేవలపై పలు సూచనలు చేశారు. పేద మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రి వర్గాలకు అతిథులు శుభాకాంక్షలు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు వైద్యులు ఉన్నారు.

## స్పీకర్ను మర్యాద ప్రయోగంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు




**మోమిన్ పేట్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి )**

మోమిన్పేట్ మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ నాయకులు శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా ఉందని మండల పార్టీ అధ్యక్షులు మన్య శంకర్ యాదవ్ సూచించారు శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ అసెంబ్లీ చాంబర్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు మోమిన్ పెట్ మండలంలో ఉన్న సమస్యలను వారికి దృష్టికి తీసుకు ళ్లి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి యూత్ ప్రెసిడెంట్ సుభాష్ సురేందర్ బోగ్దాద్ కృష్ణ బందయ్యా ఆలంపల్లి ఆనందం రవి వెంకట్ రెడ్డి దప్పు ఆనందం సీజ్జూ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భావితరాలకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్





**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- చేవెళ్లలో అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన బిఆర్ఎస్ బిజెపి ప్రజా సంఘాల నాయకులు**

**చేవెళ్ల డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):**

భావితరాలకు ఆదర్శప్రాయుడు నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ... బాబాసాహెబ్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికే ఆదర్శనీయమని అన్నారు.నవభారత నిర్మాణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అట్టడుగు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడన్నారు. దేశానికి రాజ్యాంగాన్ని రచించి దిక్సూచిగా మారాడన్నారు. దేశంలో అంతరాలు లేని సమానత్వం కోసం పోరాటం చేశారన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు పడాల వెంకట స్వామి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ఆగి రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వీరేందర్ రెడ్డి, పడాల రాములు, చేవెళ్ల మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, ఏఎంసి వైస్ చైర్మన్ రాములు, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, బేగరి నర్సింలు, మైనార్టీ నాయకులు అబ్దుల్ గని, ఉరడి రాంప్రసాద్, ఎల్లన్న, వెంకటేష్, సమత సైనిక్ దళ్ నాయకులు మల్లేష్, రామచంద్రయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు మహేష్, శ్రీనివాస్, రామస్వామి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్, ప్రభాకర్, సత్యం, సుబ్రహ్మణ్యం, జంగయ్య, బిజెపి నాయకులు ఆంజనేయులు గౌడ్, కుంచం శ్రీనివాస్, ప్రకాష్, అశోక్, జయసింహారెడ్డి, బండారి శేఖర్, చిలుకూరు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పాండు యాదవ్, రజక సంఘం మండల అధ్యక్షుడు శివకుమార్, జనార్ధన్, శివలింగం, ఉద్యమకారుల పోరం అధ్యక్షుడు కరికే మల్లేష్, సత్యానందం, రామ్ రెడ్డి, కోతం యూసుబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**- ఎంపీడీవో, ఎంఈఓకు వినతి అందజేసిన ఉద్యోగులు**

**- తమ మెరుగైన నైపుణ్యాలతో విద్యాభివృద్ధికి దోహదం**

**- న్యాయబద్ధమైన అన్ని డిమాండ్లను పరిష్కరించాలి**

**యాచారం, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):**



న్యాయబద్ధమైన తమ డిమాండ్ల సాధనకై ఈనెల 6, 7, 9న నిరసన దీక్షలు చేపట్టి మానవ హక్కుల దినోత్సవం డిసెంబర్ 10న నిరవధిక సమ్మెకు పూనుకుంటామని సమగ్ర శిక్ష ఉద్యోగులు అన్నారు. పాఠశాల విద్యాశాఖలో విధులు నిర్వర్తించే సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంఈఓ పాండు రంగారెడ్డికి వినతి అందజేశారు. అనంతరం వారంతా మాట్లాడారు. సుమారు 18 ఏళ్లుగా 19,325 మంది ఉద్యోగులు తమ మెరుగైన నైపుణ్యాలతో విద్యాభివృద్ధికి దోహదపడుతున్నామని అన్నారు. ఈ క్రమంలో "మా స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని పలు డిమాండ్లను పరిష్కరించాలి" అని వారంతా అన్నారుఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఎంటీఎస్ కల్పన, రూ. 20 లక్షల జీవిత బీమా, రూ. 10 లక్షల ఆరోగ్య భీమా, విద్యాశాఖ నియామకాలలో వెయిటేజీ కల్పనతో పాటు ఇతర అన్ని డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. సమస్యల సాధనకై గత ఏడాది సెప్టెంబర్ లో వరంగల్ లో నిరసన కొనసాగిస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ నిరసనకు మద్దతు తెలిపిందని అధికారంలోకి వచ్చాక అన్ని డిమాండ్లను నెరవేరుస్తామని అప్పట్లో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. తమ సమస్యల్ని అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందన కొరవడగా హామీలను అమలు చేసే పరిస్థితి లేదన్నారు. తమ హక్కుల సాధనకై నిరవధిక సమ్మెలో పాల్గొననున్నామని అన్నారు. వినతి అందజేసిన వారిలో పలువురు ఉద్యోగులు ఉన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాబి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

**మొయినాబాద్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

ప్రపంచ మేధావి సమసమాజ స్వాప్నికుడు,దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ మొయినాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పిస్తున్నాము అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి. భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను సాధిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేశమల్ల ఆంజనేయులు, ఎం.ఏ రవుఫ్, ఎం.ఏ. షుక్రు, సత్తిరెడ్డి, బసవపురం ఆంజనేయులు గౌడ్, సుధాకర్ యాదవ్, గణేష్ రెడ్డి,పూసల పరమేష్, షాబాద్ ప్రవీణ్ కుమార్, హర్షద్, లక్ష్మణ్, పెద్ద మంగళారం రాజు, అలీమ్, సిరాజ్, ఆసిఫ్, ఖయ్యూం, అంజాద్, రాజు, అమీర్, రహీం, షరీఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

**-జ్ఞాన సంపదతోనే ప్రపంచాన్ని చుట్టిన అపరమేదవి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**

**-ప్రజా సంఘాల నాయకులు**

**తాండూర్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీమ్ రావ్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని ప్రజా సంఘాల నేతృత్వంలోని మహిళలు దళిత ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞాన సంపద ప్రపంచంలోనే కీర్తి ప్రతిష్టలు పొందిన మహనీయుడు అన్నారు. భారతదేశ స్వాతంత్రా నంతరం రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను అభివృద్ధి మార్గంలో నడిపించడానికి భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేసి అందులో రిజర్వేషన్లను పొందుపరిచి భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడే విధంగా ఆలోచించిన అపర మేధావి అని చెప్పారు. ఆయన ఆశయాలైన లక్ష్యాలైన కుల నిర్మూలన కుల వివక్ష అంటరానితనం నిర్మూలించాలనె తపన కలిగిన వ్యక్తి అన్నారు. ప్రజలందరూ కూడ కుల అసమానతలు



లేకుండా అందరూ సమానంగా కలిసి మెలసి బ్రతకాలని ఆకాంక్షించా రన్నారు. ఇట్టి కార్యక్రమంలో యువకులు పెద్దలు సంఘ నాయకులలో వై.కళావతి ఎం.బాబమ్మ, కె.అనసూయ, జి.లక్ష్మి, వై.రాములమ్మ, జి. శ్యామల, ఎం.అనురాధ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య వికలాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి గజ్జలప్ప, ఎం.వెంకటేశం, ఏ ఈ దళిత సంఘ నాయకులు సిహెచ్ రవి పి.యాదయ్య ఎన్. బాలకృష్ణ, డి.గోపాల్, ఎం. నర్సిములు, ఎం. యాదగిరి పి. నగేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 06 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు అశోక్,ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని మండల పరిధిలోని వివిధ పార్టీల నాయకులు యువజన సంఘాల నాయకులు ఘన నివాళి అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల మండల అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ...ఒకప్పుడు భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచిన వారంతా ఇప్పుడు దానిని నెత్తిన పెట్టుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. వారు ఒక ప్రక్క రాజ్యాంగాన్ని కీర్తిస్తూనే డా.బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠశాలల్లో పాఠ్యాంశంగా పెట్టకపోవడం చూస్తే బుద్ధిపూర్వకంగా ప్రభుత్వాలు ఆయన్ని నిర్లక్ష్యం చేయడమే అని చెప్పక తప్పదు.భారత రాజ్యాంగం అర్థం కావాలంటే రాజ్యాంగం ఎవరు వ్రాసారు అనేదే కాకుండా ఏ మూలాల నుండి ఏ సిద్ధాంతాల నుండి రాజ్యాంగం రూపొందించబడిందో అర్థమవుతుంది.భారత రాజ్యాంగం



సూత్రాలు 'ప్రియాంబుల్' వారికి అర్థమయితేనే వారు దేశభక్తిని,జాతీయ భావాలను,వ్యక్తిత్వ నిర్మాణతను కలిగి ఉంటారు అని అన్నారు..ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బందయ్యా,మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్,మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,ప్రభు,చాకలియాదయ్య,కృష్ణయ్య,కేశవులు,నర్సింలు,జంగయ్య, సుందరకాండ తదితరులు పాల్గొనడం జరిగింది..

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**-అంబేద్కర్ యూత్ యువజన సంఘం దుర్గం చెరువు అధ్యక్షులు కట్బుర్ల శంకర్ వైస్ ప్రెసిడెంట్ ఏం మహేందర్**

**మోమిన్ పేట్ డిసెంబర్6 ప్రజా జ్యోతి )**

భారత రాజ్యాంగ రూపశిల్పి ప్రముఖ సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చైతన్య యోజన సంఘం అధ్యక్షులు కట్బర్ల శంకర్ శుక్రవారం మోమిన్పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువుగ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి డిసెంబర్ 6 అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ దళితుల జీవితాలను మెరుగుపరిచేందుకు కృషిచేసి వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు భారతదేశంలోని పేద అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడి నా వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ హరి శంకర్ మాజీ ఎంపీటీసీ కుశల్ కుమార్ ఎల్ మోహన్ జి అంజి పల్లె బాలయ్య ఎం ప్రభు మరంగాపల్లి రమేష్ పటేల్ సత్యనారాయణ గౌడ్ ఎల్ కృష్ణ సాయం ముళ్ళ సహేందర్ ఎల్ ఆనందం జి శ్రీనివాస్ ఎం జనార్ధన్ పల్లె నర్సింలు పల్లె ఆనందం ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబేద్కర్ సభ్యులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-చైతన్య యువజన సంఘం అధ్యక్షులు కాలి గారి మోహన్**



**మోమిన్ పేట్ డిసెంబర్ 6( ప్రజా జ్యోతి )**

భారత రాజ్యాంగ రూపశిల్పి ప్రముఖ సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చైతన్య యోజన సంఘం అధ్యక్షులు ఖాళి గారి మోహన్ అన్నారు శుక్రవారం మోమిన్పేట్ మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి డిసెంబర్ 6 అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ దళితుల జీవితాలను మెరుగుపరిచేందుకు కృషిచేసి వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు భారతదేశంలోని పేద అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడి నా వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కొన్నింటి ప్రేమ్ కుమార్ జనరల్ సెక్రెటరీ రవికుమార్ కాళీ గారి నాగరత్నం అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగన్ని కాపాడుకుందాం

**-దళిత ప్రసంఘాల డిమాండ్**



**యాలాల్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**

ఈ రోజు యాలాల మండల కేంద్రం లో అఖిల పక్షం ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూమనువాదులు నిమ్న జాతులకు రక్షణ కల్పించే భారత రాజ్యాంగన్ని నిర్వీర్యం చేసే కుట్రలనుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందమని స్వాతంత్రం వచ్చి 76 ఏండ్లు దాటినా నేటికీ రాజ్యాంగా ఫలాలు దళిత గిరిజన నిమ్న జాతులకు అందలేదని అన్నారు.ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేసిందని రిజర్వేషన్ లేకుండా చేసిందని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ కల్పించుటకు ఉద్యమాలు చేయాలన్నారు. దళితులపైన దాడులు అత్యాచారాలు పెరిగి పోయాయాని ఆవేదనా వ్యక్తం చేశారు.సామాజిక ఉద్యమాలలో ప్రజలు ప్రజాతంత్ర వదులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తాండూర్ డైరెక్టర్ గోనేగారి చిన్న,కోప్షన్ వికారాబాద్ మాజీ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు హన్మంతు, సీనియర్ నాయకులు నాగారం పాండు గౌడ్,బాలు, యాలాల కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, మాజీ ఉపసర్పంచ్ గొల్ల శ్రీనివాస్, కొప్పుల నర్సిములు, యు.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బొంపల్లి గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

**దోమ డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి) :**



మండల పరిధిలోని బొంపల్లి గ్రామం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా దోమ మండల విద్యాధికారి వెంకట్ అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ముత్యప్ప, గ్రామ ఎంపీటీసీ రాములు, సెక్రెటరీ మీనాకు మారి, బొంపల్లి పాఠశాల ప్రధానో పాధ్యాయులు షఫీ, ఉపాధ్యాయులు నరేందర్ ఆధ్వర్యంలో ఆ మహనీయునికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొంపల్లి పాఠశాల విద్యార్థులు,గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆ మహా నీయుడు రచించిన రాజ్యాంగం ద్వారానే దేశంలో పరిపాలన కొనసాగుతున్నది, ప్రజలు అందరూ కుల, మత, వర్గ భేదం లేకుండా ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సమానంగా ఉండాలనే ఉద్దేశంతో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల వారికి రిజర్వేషన్లు,సమాన హక్కులు కల్పించడం జరిగింది.అస్పృశ్యత అంటరానితనానికి గురి అవుతున్న దళితులకు రాజకీయంగా ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. విద్య, వైద్యం న్యాయం అందరికీ ఒకే విధంగా ఉండలన్నాడు. వయోజనుల కు, స్త్రీలందరికీ ఓటు హక్కు కల్పించారని కొనియాడారు.

# అంబేద్కర్ ఆశయా సాధన కోసం కృషి చేద్దాం - సిపిఎం

**దోమ డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి) :**



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యం లో దోమ మండల కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు సత్యయ్య, రఘురామ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రపంచ మేధావిగా గొప్ప సామాజిక వేత్త, సమాసమాజ స్థాపన కోసం తన జీవితాంతం పోరాడిన గొప్ప మేధావి అని అన్నారు.కుల నిర్మూలన,దోపిడి రహిత సమాజం కోసం ఆశయ సాధన కోసం పోరాడిన వీరుడు అన్నారు.ప్రస్తుత సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు అమలు జరుగుతుందంటే అది అంబేద్కర్ శ్రమనే అన్నారు. దేశంలో ఉన్న భూమిని, పరిశ్రమలను జాతీయం కావాలన్న శ్రామికులకు తగ్గ వేతనాలు ఇవ్వాలన్నారు. భవిష్యత్తులో దేశంలో మతోన్మాదం తో దేశానికి ప్రమాదం ఉందన్నారు.దానిని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హెచ్ శేఖర్, బి శ్రీనివాస్, మొగులయ్య, పి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కృషి చేస్తా యువజన సంఘం అధ్యక్షులు సుభాష్



**మోమిన్ పెట్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ పార్టీ ఎంతో నమ్ముకుని నాకు ఈ పదవి కట్ట పెట్టినందుకు కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తారని అభివృద్ధిలో ముందు ఉంటానని కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు సుభాష్ అన్నారు శు క్రవారం కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు సుభాష్ శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన నేను నా యొక్క గుర్తింపును అభివృద్ధిలో తీసుకు వెళ్తానని కాంగ్రెస్ పార్టీలో సేవలు చేయడానికి అభివృద్ధికి ముందుంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అలంపల్లీ ఆనందం బందెయ్య దప్పు ఆనందం శిజ్జు బో గ్గాద్ కృష్ణ రవి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించిన మంత్రులు అధికారులు

**కొడంగల్ డిసెంబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్ ::**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్క రించు కొని కొడంగల్ నియోజక వర్గ కేంద్రంలో ఆయన చిత్రపటానికి రాష్ట్ర మంత్రులు, అధికారులు ,ప్రజా ప్రతినిధులు బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలి

**-కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు ఆపాలి**

**-గౌడ కులస్తులు ఏకమై రాజకీయంగా ఎదగాలి**

**-గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్**



**కొడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 6**

గౌడ కులస్తులందరూ ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద శుక్రవారం రోజున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు చంద్రం దుర్గా గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గౌడ జన కులస్తులందరూ ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు గౌడ్ అన్నలు పోరాటం చేస్తేనే ప్రతి గీత కార్మికుడికి 50 సంవత్సరాలకే గీత కార్మిక పెన్షన్ రావడం జరిగిందన్నారు.ప్రభుత్వాల పై పోరాటం చేస్తేనే ఏదైనా సాధ్యమ వుతుందని తెలిపారు గత ప్రభుత్వాలు ప్రతి గ్రామ సంఘానికి చెట్లు నాటడం కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయించడం జరుగుతుందని చెప్పినప్పటికీ ఎక్కడ అమలు జరగలేదన్నారు గౌడస్తులు రాజకీయంగా ఎదగాలని విజయకుమార్ కూడా తెలిపారు కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు తక్షణమే ఆపివేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గీత కార్మికులందరికీ ఐడీ కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో గౌడ్ అన్నలకు ప్రజా ప్రతినిధుల నియామకంలో 42% రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ పేరు గెజిట్లో అమలు చేయాలన్నారు మన సమస్యలపై ఉక్కుమ్మడిగా అసెంబ్లీ వరకు పోరాటం చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్ మాట్లాడుతూ ప్రతి గ్రామాన గౌడ్ అన్నలు ఏకమై పార్టీలకతీతంగా సమస్యలపై పోరాటం చేయాలన్నారు ఈ సమావేశంలో జిల్లా ముఖ్య నాయకులు నరేందర్ గౌడ్ మంగ రమేష్ గౌడ్ రంగా గౌడ్ కొడిపల్లి గీత కార్మిక సంఘం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ మండల ప్రముఖులు పుండరీకం గౌడ్ మధు గౌడ్ సర్నాగౌడ్ నిరంజన్ గౌడ్ మండల పరిధి ఆయా గ్రామాల గౌడన్నలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలనీ 7 న మండల కేంద్రాలలో ప్రదర్శనలు

**కొడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 6**



ఆటో డ్రైవర్ల న్యమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతు రాష్ట్ర పిలుపులో భాగంగా డిసెంబర్ 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ప్రదర్శనలు ,నిరసనలు జయప్రదం చేయాలని సీ ఐ టీ యు జిల్లా కోశాధికారి కె.నర్సమ్మ పిలునిచ్చారు.కొడిపల్లి మండలకేంద్రంలో లోని అన్ని ఆటో అడ్డాల దగ్గర ఆటో బందు విషయాలు తెలియజేస్తూ కరపత్రాలువిడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాక ఆటో కార్మికుల జీవన ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన వారిని ఆదుకుంటామని స్వయానా ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు.10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఆటో కార్మికుల కు ఏమి న్యాయం చేయలేదు.ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా ఏమి చేయడం లేదన్నారు.ట్రాన్స్పోర్ట్ కార్మికులకు ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లిన ఏమాత్రం స్పందించడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల కు సంవత్సరానికి రూ..12,000/ లు చెల్లిస్తామన్నారు మాట గాలికొదిలేసి అన్యాయం చేస్తున్నారన్నారు.ఆటో కార్మికుల కు సంవత్సరానికి రూ.,15,000/చెల్లించాలని,ఆటో,రవాణా రంగ కార్మికుల కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని,యక్సిడెంట్ భీమా రూ.,10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింప జేయాలన్నారు.50సంవత్సరాలు నిండిన డ్రైవర్లకు వృద్యాప్త పిన్షన్ ఇవ్వాలని,తదితర డిమాండ్లపై ఆటో ధర్నాలు ,ప్రదర్శనలు జిల్లాలోని అన్ని మండలాల లో 7 వ తేదీన అందరూ ఆటో కార్మికులు పాల్గొని మన డిమండ్లు ప్రభుత్వానికి తెలిసేలా ఆటో కార్మికులు అందరూ హెచ్చరించేలా అందరూ తప్పకుండా పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు భూమయ్య,పాషా,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ ,పూజలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి

**-భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన అప్పాజీ పల్లి**

**-భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు**

కొల్చారం , ప్రజాజ్యోతి (డిసెంబర్06)

స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో అప్పాజీ పల్లి గ్రామం మార్మోగింది.మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ సునీతా వెంకట్ గౌడ్ ( గజినీ ) ఆధ్వర్యంలో శుక్రవారం అప్పాజీ పల్లి లోని గజినీ స్వగృహంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు.మెదక్ అయ్యప్ప దేవాలయ, గురుస్వాములు టి.పి. హరిదాస్, వైద్యరాజు పంతులుఆధ్వర్యంలో గణపతి, సుబ్రహ్మ ణ్యస్వామి పూజ, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం, సహస్రనామ పూజ,మహా అలంకరణ, పడి వెలిగించారు. సన్ని దానం గురు స్వామి బాలయ్య, గంట స్వామి శివకుమార్ గౌడ్, స్వాములు గోపాల్ అనిల్, రమేష్, కన్నె స్వామి అనిరోద్ ల నేతృ త్వంలో భూతనాత స్తుతి, తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. గురుస్వాములు, అయ్యప్ప స్వాములను నాయిని సునీతా వెంకట్ గౌడ్ దంపతులు సత్కరించారు. చక్రపాణ అయ్యప్ప స్వామి భజన పాటలతో మారు మ్రో గింది. అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయ మానంగా తీర్చిదిద్దారు. మెదక్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వాంగా సుందరంగా రంగు రంగుల పువ్వులతో అలంకరించారు.



ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్య స్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. పద్దెనిమిది మెట్లపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పద్దెనిమిది మెట్లపై పై దీపాలు వెలిగించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిలుమల మదన్ రెడ్డి,సోమన్న గారి రవీందర్ రెడ్డి, తహసిల్దార్ గఫార్మియా ,ఎస్సై మహమ్మద్ గౌస్, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్,మాజీ ఎంపీపీ మంజుల కాశినాథ్,మాజీ జడ్పీటీసీ మేఘమాల సంతోష్,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, చిట్యాల యాదయ్య, మన్నే శ్రీనివాస్, నర్సిములు, సిద్దిరాములు,దన్ రాజ్, మహేష్ గౌడ్, నర్సిములు,వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతి నిధులు, వివిధ పార్టీల నాయకులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాలో వంద శాతం గృహ జ్యోతి పథకం అమలైంది



**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్ ఈ సూపరింటెంట్ శంకర్**

మెదక్ (ప్రజాజ్యోతి )

గృహ జ్యోతి పథకం విద్యుత్ వినియోగదారుల పాలిట వరం అని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం మెదక్ పట్టణం టీఎస్ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఆరో రోజులో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గృహ జ్యోతి పథకం పథకంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1 లక్ష ,26 వేల గృహాలకు 31.36 కోట్ల వరకు గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులు వినియోగించుకున్నారని ,ఇంకను 12,000 మంది గృహ జ్యోతిలో నమోదు కావాల్సి ఉందని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు నియమించి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు 92.72 కోట్లు ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు 3.35 కోట్లు , నాయి బ్రాహ్మణులు, రజకులకు 3.22 విద్యుత్ వినియోగం ద్వారా లబ్ధి చేకూరింది అన్నారు.జిల్లాలో వంద శాతం గృహ జ్యోతి పథకం అమలైందని చెప్పారు కరెంటు రైతులకు కోతలు లేకుండా. నిరంతరాయ విద్యుత్ అందించి సమృద్ధిగా పంటలు పండించడం జరిగిందని




పంజాబ్, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రేషన్ కార్డు కలిగి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్లు అందిస్తున్నట్టు చెప్పారు. పేదల సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందన్నారు.రజకులకు ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు గృహ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు.జిల్లాలో 8 సబ్ స్టేషన్స్ కొత్తగా రావడం జరుగుతుందని 25 కెవి, 63, 160 ట్రాన్స్ఫార్మర్స్ లో వోల్టేజ్ నిర్మూలనకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సమావేశాలలో మాట్లాడిన విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా 500 రూపాయలకు వంటగ్యాస్, ఫ్రీ బస్ గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ ఈ పథకాల ద్వారా ఒక కుటుంబం నెలకు 10,000 ఆదాయం రాయితీ పొందుతున్నారని చెప్పారు. కరెంటు కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ అందిస్తూ, విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పునరుద్ధరిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ విద్యుత్ శాఖ యొక్క సేవలు అభినందనీయమని కొనియాడారు. జిల్లాలొ గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సూపరింటెంట్ డిస్కం శంకర్, డి ఈ ఆపరేషన్ మెదక్ చాన్ షరీఫ్ బాషా, తూప్రాన్ డి.ఈ ఆపరేషన్ గరుత్మంత రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి.



కుల్కచర్ల, డిసెంబర్ 6,(ప్రజా జ్యోతి)

అంబేద్కర్ అన్ని వర్గాలకు ఆదర్శప్రాయుడని మండల దళిత సంఘం త్ అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుండుమల నరసింహులు అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మండల దళిత యువశక్తి యువజన సంఘం, మండల దళిత సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక భూమిక పోషించి ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన రాజ్యాంగంగా తీర్చిదిద్దాడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీమ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొ గులయ్య , మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ జానకిరామ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చంద్ర లింగం, నాగరాజు, హరికృష్ణ , భాస్కర్, కొమ్ము శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేరి రామ్ రెడ్డి,కోశాధికారి శివని చుక్కయ్య, దళిత యువశక్తి యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**-మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**



పరిగి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శుక్రవారం పరిగి పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ పి ఎ సి ఎస్ చైర్మన్ భాస్కర్,కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి. జాక్ రవి కుమార్, ఆసిఫ్, బిఆర్ఎస్వి నాయకులు సాయి తేజ, అరుణ్,పృథ్వి రాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్

**-మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్**

కొల్చారం (ప్రజాజ్యోతి )

బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రం కొల్చారం లొ బస్టాండ్ సమీపంలో బి ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేశంగౌడ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు దిక్సూచిగా రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు అల్లి ప్రసాద్, సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి, మన్నే శ్రీనివాస్, శ్రీశైలం, పాండు, రూప్ల, మధుసూదన్ రెడ్డి, అశోక్, చింతల బాలరాజ్, గొల్ల కిష్టయ్య, అక్రమ్ తదితరులు ఉన్నారు

## తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ఇండస్ట్రియల్ ప్రోగ్రాం



**రేగోడ్:**

విద్యార్థులకు విద్యతో పాటు వృత్తి విద్య పై అవగాహన కలిగి ఉండాలని వృత్తి విద్యా శిక్షకులు గీతా , మోడల్ స్కూల్ ప్రవీణ అన్నారు. శుక్రవారం వృత్తి విద్యా కమీషన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు 10వ తరగతి,విద్యార్థులకు హాస్పిటల్ వారి సహాయంతో ఫీల్డ్ అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులనుల కు మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం లో అయినా పద్మలయ నర్సింగ్ హోం ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకవెళ్లి ఓటీ సేవలు ఎక్సరే రక్తనమోన శాంపిల్ బిపి పల్స్ రేట్ ఇంజక్షన్స్ వివిధ రకాలైన శిక్షణ గురించి వివరించడం జరిగింది మరియు, ప్రోగ్రామ్స్ పై నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు వృత్తి విద్యపై కూడా అవగాహన కల్పించేందుకు ఫీల్డ్ ట్రిప్ కు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాలు ద్వారా బోధన చేయటం ఉత్తమ ఫలితాలను ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ గీతా, ప్రిన్సిపల్ ప్రవీణ పాల్గొనడం జరిగింది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 6**

డా: బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి మండల పరిధి లోని వెల్మకన్న గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఖాజీపేట రాజేందర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత డా: బి.ఆర్ అంబేద్కర్ గారని కొనియాడారు.ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ శివ, కారోబార్ కైల నాగభూషణం, రవి సాగర్, రమణ, కర్ణం బాగులు, జాజాల ప్రకాష్, మాణిక్య అశోక్, గొల్ల బాల్ లింగం, సర్దన రాములు, రజాక్, బిక్షపతి, షాబుద్దీన్, చెప్పాల వెంకట్, కుమ్మరి బాగులు, శివ్వయ్య మరియు అంబేద్కర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**అందోలు, డిసెంబర్06 (ప్రజాజ్యోతి):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి దళిత సంఘాల తరఫున జోగిపేటలో ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, బేగరి అనిల్ కుమార్, కుసంగి మహేష్, కౌన్సిలర్ దుర్గేష్, అల్మాయిపేట మొగులయ్య, జోగ్గల పోచయ్య, మరియు రమేష్, నవీన్, మురళి, వీరేశం, యాదయ్య, రజినీకాంత్, కాంగ్రెస్ పార్టీ జోగిపేట్ పట్టణ సీనియర్ నాయకులు చిట్యాల మధు, ఆకుల నందు, గౌర్ అలీ, ఖలేద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలన చిక్కిన పంచాయతీ కార్యదర్శి

**నారాయణఖేడ్:**



కల్హేర్ మండలం మహదేవపల్లి గ్రామం పంచాయతీ కార్యదర్శి ఎ.ఓ శ్రీ సి.ఉమేష్ రూ.15,000/- లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా శుక్రవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నా ఏసీబీ అధికారులు. నో బకాయిల ప్రాసెసింగ్ జారీ కోసం మాసాన్‌పల్లిలో ఫిష్ స్టాల్ ఏర్పాటుకు బ్యాంక్ లోన్ పొందడానికి ఫిర్యాదుదారు ఆస్తికి సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ పంచాయతీ కార్యదర్శి సంప్రదించగా 15000 లంచం డిమాండ్ చేశారు, బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులకు సంప్రదించగా రూపాయలు 15,000/- పట్టుబడ్డాడు. అతని ట్రౌజర్ మరియు కుడి చేతి వేళ్ల నుండి మరియు ట్రౌజర్ యొక్క కాంటాక్ట్ భాగం పాజిటివ్ పరీక్షించబడింది. పంచాయతీ కార్యదర్శికి హైదరాబాద్‌లోని నాంపల్లిలోని SPE మరియు ACB కేసుల కోర్టుకు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరు పరుస్తామని తెలిపారు. ఏదైనా పబ్లిక్ సర్వెంట్ లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ACB, TG, హైదరాబాద్ యొక్క టోల్ ఫ్రీ నంబర్-1064ను సంప్రదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఫిర్యాదుదారు బాధితుడి పేరు మరియు వివరాలు రహస్యంగా ఉంచబడతాయి అని అన్నారు.

# ప్రజా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

**-నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పటోళ్ల సంజీవరెడ్డి.**

**నారాయణఖేడ్:**



ప్రజా పాలనలో ప్రజలందరికీ సమన్యాయం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పటోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ప్రజాపాలన - ప్రజా విజయోత్సవ లలో భాగంగా మహిళలకు మహిళా స్వయం సహాకర సంఘలకు ఒక్క కోటి రూపాయలను రుణాలుగా ఇచ్చే కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న లో పాల్గొన్న ఎమ్మెల్యే. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలను లక్షధికారులను చేయడమే మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. మహిళలకు డ్వాక్రా రుణాలను ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అలాగే మహిళలు అన్ని రంగాల్లోను ముందుకు సాగాలని మరియు మా ప్రభుత్వం మహిళకు అనేక పథకాల ద్వారా వారికి మేలు చేస్తున్నాం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్,మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్, మరియు వివేకానంద, హమండ్లు, సద్దాం, రాజేష్, నర్సింలు, రమకృష్ణ, కౌన్సిలర్లు, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, మరియు మహిళా సంఘల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# స్థానిక బీసీ హాస్టల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు






**- సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ**

**జహీరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )**

మండల లీగల్ సర్వీసెస్ కమిటీవారి ఆధ్వర్యంలో స్థానిక బీసీ హాస్టల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతో పాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతయినా అవసరమని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండ డానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతా యని సూచించారు. కార్యక్రమంలో పోక్సో చట్టం, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయ సేవా సహాయం పై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించి, చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేస్తూ సమాజానికి ఆదర్శ వంతంగా ఉండాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహా బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయం లో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుప వచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియ జేసారు. ఏ సమాచారం గురించి తెలుసు కోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, హాస్టల్ ఇంచార్జి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కుప్పానగర్ లో అంబేద్కర్ వర్ధంతి అంబేద్కర్ సేవలు మరువలేనివి

**– మాజీ ఎంపిటిసి శంకరమ్మ కృష్ణ**

**జహీరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపిటిసి శంకరమ్మ కృష్ణ మాట్లాడుతూ... అంటరాని తనం హక్కులపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ లకు హక్కుల కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంత ముఖ్యమని అందులో ప్రతి ఒక్కరికి హక్కు ఉండాలని ఓటు హక్కుతో ఎవరినైనా ప్రశ్నించవచ్చని అన్నారు. అంబేద్కర్ సేవలు మరువలేని వని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల గుండెల్లో ఎప్పుడూ నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్



రామ్, శ్రీధర్, మల్లన్న, వెంకటేశం, సాయి కుమార్, శేఖర్, ప్రేమ్ కుమార్, సమ్మన్న, శివప్ప, దిలీప్, ఎండీ అస్లామ్, ఎండీ బాబర్, శ్రీనివాస్, యాదగిరి, మోహన్, ప్రశాంత్, అంబేద్కర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కానిస్టేబుల్ చెన్నేశ్వరి కుటుంబానికి రూ. 21 లక్షల భీమా చెక్కు

**–ఎస్బిఐ లైఫ్ సంగారెడ్డి డివిజినల్ మేనేజర్ పవన్ కుమార్**

**నారాయణఖేడ్ :**

ఇటీవల మరణించిన పోలీసు కానిస్టేబుల్ చెన్నేశ్వరి కుటుంబానికి రూ. 21 లక్షల భీమా చెక్కును ఎస్బిఐ లైఫ్ సంగారెడ్డి డివిజినల్ మేనేజర్ ఎ పవన్ కుమార్ అందజేశారు. నిజాంపేట పోలీసుస్టేషన్ లో పని చేస్తున్న పోలీసు కానిస్టేబుల్ చెన్నేశ్వరి కొన్నిరోజుల క్రితం డెలివరీ సమయంలో కవల పిల్లలకు జన్మనిచ్చి మరణించింది. ఆమె స్వగ్రామం సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ మండలం హంగిర్గ(కె). ఆమె నిజాంపేట్ లో పోలీసుకానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న క్రమం లో ఎస్బిఐ లైఫ్ లో స్మార్ట్ స్వధాన్ పాలసీ ని సంవత్సరానికి ?32,000 రిటర్న్ అఫ్ టర్మ్ పాలసీ తీసుకున్నారు. ఇటీవల ఆమె ప్రసవ సమయం లో మరణించడం తో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.21లక్షల భీమా ఆమె భర్త చికోడ్ ఆకాష్ కు చెక్కు అందించారు.ఈ కార్యక్రమం లో



సంగారెడ్డి ఎస్బిఐ లైఫ్ డివిజనల్ మేనేజర్ ఏ పవన్ కుమార్ తో పాటు నారాయణఖేడ్ బ్రాంచి మేనేజర్ పీవీ సాయి కిషోర్, డెవలోప్మెంట్ మేనేజర్లు దత్తరెడ్డి, గోపాల్,జి పండరి, లైఫ్ మిత్ర నిరంజన్ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**–టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి**

**అలంపూర్, డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి):**

గత రెండు సంవత్సరాలుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఇ – కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా మహా సభల సన్నాహక సమావేశం శుక్రవారం ఆలంపూర్ లో జిల్లా అధ్యక్షుడు కె.తిప్పన్న అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చావ రవి మాట్లాడుతూ గత రెండేళ్ళుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్ టిఎస్ జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. జిఒ 317 ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్.రవిప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు డిఈఒ, అన్ని మండలాలకు ఎంఈఒ పోస్టులను మంజూరు చేసి,



రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆలంపూర్ లో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు రాజ్యాంగ నిర్మాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు డి.రమేష్ జిల్లా కార్యదర్శి చక్రధర్, కుమార్ నాయుడు, బీసన్న, తిమ్మప్ప, మదిలేటి, రమణ, చంద్రకాంత్, రాజశేఖర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం

**–మాజీమండల్ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు జగదీశ్వర్**

**జహీరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )**



మాజీ మంత్రి హరీష్ రావుని అక్రమంగా అరెస్టు చేయడం చాలా అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను ఈ విదంగా అధికార బలంతో పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమంగా అరెస్ట్ లు చేస్తు బి.ఆర్.ఎస్ కార్యకర్తలను బయపెట్టాలని చూస్తున్నది. ఎవ్వరు భయపడేది లేదు ఇది పూర్తిగా అప్రాజా స్వామికం అక్రమ అరెస్ట్ లతొ ప్రశ్నిచే గొంతులను ఆపాలని చూడటం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం ఈ విదంగా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మండల్ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు జగదీశ్వర్ అన్నారు. ప్రభుత్వం ఇలానే అంచివేత ధోరణి అవలంబిస్తే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి దేశానికి ఆదర్శం

**–ఎమ్మార్పీఎస్ కే.టి.దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య**

**గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 06:**



కే.టి.దొడ్డి మండలం భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ స్ఫూర్తి దేశానికి ఆదర్శంగా నిలిచాడు కే.టి.దొడ్డి మండల ఇంచార్జి గువ్వల దిన్నె జంబయ్య తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కే.టి.దొడ్డి మండల కేంద్రం లోని, మరియు గువ్వలదిన్నె గ్రామం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.జంబయ్య మాట్లాడుతూ, ,దేశంలో అనగారిన అట్టడుగున ఉన్నవర్గాల ప్రజల కోసం అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు.ఆయన అందించిన ఫలాలే నేడు అట్టడుగు వర్గాలు అనుభవిస్తున్నాయని ఉన్నత పదవులను అధిరోహిస్తున్నాయని తెలిపారు. మన దేశంలో భారత రాజ్యాంగం ప్రకారమే ఏ విధులైన నిర్వర్తించాల్సి ఉందన్నారు. భారతదేశం ఉన్నంతకాలం బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తాయప్ప, నక్కలి నర్సింలు, చిన్న వీరప్ప, నర్సిములు, గోపి, శివతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 6 ప్రజా (జ్యోతి ప్రతినిధి)**

అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట చైర్మన్ గార్ల పార్టీ శ్రీనివాసులు హాజరై , పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ గోర్లపాటి శ్రీనివాసులు అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాత్కుల వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే దేశం దశ దిశలకు వ్యాపింప చేసినటువంటి వారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ మాజీ సర్పంచ్ హరిచంద్ర మాజీ ఎంపీపీ రామనాథం కౌన్సిలర్లు తగురం శ్రీనివాసులు రమేష్ గౌరీ శంకర్ లావణ్య వెంకటేష్ రాములు మహబూబు అలీ, రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షులు కాశన్న యాదవ్ కుందా మల్లికార్జున్, నార్మల్ విష్ణు, అంబేద్కర్ సంఘం నాయకులు కొంకి విజయ్ మండారి పర్వతాలు ,మీసాల ప్రభాకర్ పెరుముల పరమేశ్వర్ కిన్నెర పాండు సీనియర్ కాంగ్రెస్ లీడర్ సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ రైల్లో మంటలు -అప్రమత్తమైన రైల్వే, అగ్నిమాపక సిబ్బంది తప్పిన పెను ప్రమాదం

-ఖాజీపేట నుండి బొగ్గులోడుతో రైచూర్ వెళ్తుండగా జడ్చర్లలో ఘటన



జడ్చర్ల డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)

బొగ్గులోడుతో వెళ్తున్న గుడ్స్ రైల్లో మంటలు చెలరేకాయి దీంతో అప్రమత్తమైన రైల్వే సిబ్బంది. స్టేషన్లో గూడ్స్ రైలు ఆపి అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ తో మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పిన ఘటన జడ్చర్ల రైల్వే స్టేషన్ లో శుక్రవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది కాజీపేట నుండి బొగ్గులోడుతో రాయచూరు వెళ్తున్న గూడ్స్ రైలులో వెనుక నుండి పదో భోగిలో మంటలతో పాటు పొగలు వస్తుండగానే రైలు సిబ్బంది జడ్చర్ల రైల్వే అధికారులు గమనించి జడ్చర్ల రైల్వే స్టేషన్లో గూడ్స్ రైలును నిలిపివేశారు వెంటనే జడ్చర్ల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో ఫైర్ ఇంజన్ తో జడ్చర్ల రైల్వే స్టేషన్ కు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది భోగిలో మంటలతో పాటు పొగలను ఆర్పి వేశారు అయిన పొగలు అలాగే వస్తుండడంతో మరోసారి ఫైర్ ఇంజన్ లో నీళ్లు తీసుకువచ్చి భోగిలోకి నీళ్లను వదిలి మంటలను పొగలను పూర్తిగా నిర్వరించారు. అయినా కూడా పొగలు పూర్తిగా ఆగకపోవడంతో గుర్తురాయిలను జడ్చర్ల రైల్వే స్టేషన్ లోని నిలువరించారు కాగా ఉదయం ఇదే గూడ్స్ ట్రైన్ లో శంషాబాద్ వద్ద మంటలు చేరవేయడంతో అక్కడ అగ్నిమాపక సిబ్బంది రైల్వే అధికారులు మంటలను ఆర్పినట్లు.. సమాచారం మళ్లీ అదే గుర్తులో జడ్చర్ల వద్ద చేరుకోగానే మంటలు పొగలు వెదజల్లడంతో రైల్వే అధికారులు గూడ్స్ రైలు ముందలికి అనుమతించాలా వద్దా అనే తట్టిన పద్యములు ఉన్నట్లు సమాచారం రైల్వే సిబ్బంది రైల్వే అధికారులు తక్షణమే స్పందించడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది.

## సమ్మె నోటీస్ అందజేత

జగదేవపూర్: డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి)



సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుండి జిల్లా స్థాయిలో సమ్మె నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్షణ అభియాన్ అధ్యక్షులు సంబంధించిన నోటీసులు శుక్రవారం ఎంఈఓ మాధవరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని వినతిపత్రం అందించిన నేటికీ స్పందన లేదన్నారు. దాంతో సమ్మెకు దిగుతున్నామని ముందే చెప్పామని నేటి నుండి 9 వరకు జిల్లా స్థాయిలో సమ్మె నిర్వహిస్తామని నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఎస్ఎస్ ఏ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు గోవర్ధన్, కరుణాకర్, నర్సింలు, బాలయ్య, కవిత, అరుంధతి, పోచమ్మ ,రమాదేవి పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తి దేశానికి ఆదర్శం:ఎంఆర్పిఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య

గద్వాల డిసెంబర్06(ప్రజాజ్యోతి ప్రతినిధి):

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ స్ఫూర్తి దేశానికి ఆదర్శంగా నిలిచాయని ఎం ఆర్ పి ఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య తెలిపారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కే టి దొడ్డి మండల కేంద్రంలోని, గువ్వలదిన్నె గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో అనగారిన అట్టడుగున ఉన్న వర్గాల ప్రజల కోసం అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు.ఆయన అందించిన ఫలాలే నేడు అట్టడుగు వర్గాలు అనుభవి స్తున్నారని ఉన్నత పదవులను అధిరోహిస్తున్నారని తెలిపారు. మనదేశంలో భారత రాజ్యాంగం ప్రకారమే ఏ విధులైన నిర్వర్తించాల్సి ఉందన్నారు. భారతదేశం ఉన్నంతకాలం బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచి పోయారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు తాయప్ప, నక్కలి నర్సింలు,చిన్న వీరప్ప, నర్సిములు, గోపి, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 68 వ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

నాగర్ కర్నూల్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా లోని తిమ్మాజీపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోటా పోటీగా ఘనంగా అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని పలు గ్రామాలలో గోరిట ఎది రేపల్లి, అవంచ, బుద్ధసముద్రం, నేరెళ్లపల్లి, అప్పాజిపల్లి, భావాజిపల్లి, పలు గ్రామాలలో రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని వర్ధంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత,అన్ని వర్గాలకు పేద బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి కొరకు వారు ఎంతో కృషి చేశారని కొనియాడారు. అదేవిధంగా రాజ్యాంగం లో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారు వ్యాఖ్యానించారు . అంబేద్కర్ రచించిన సంపూర్ణ రాజ్యాంగం వల్లనే దేశంలోని వివిధ సబ్బండ కులాల ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఈ సందర్భంగా ఇరు పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఇరు పార్టీల నాయకుల హడావిడి చూస్తే పోటా పోటీగా నిర్వహించడంతో జనవరిలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల రాజకీయ నాయకుల్లో స్థానిక సంస్థల ఎన్నికల



వాతావరణం వేడెక్కిందని తిమ్మాజీపేట మండల కేంద్రంలో ఏ గ్రామంలో చూసిన స్థానిక ఎన్నికల హడావుడి కనిపిస్తుందని పలువురు మేధావులు సీనియర్ సిటిజన్స్ చర్చించు కుంటున్నారు. కాగా గతంలో ఎన్నడు లేని విధంగా అంబేద్కర్ వర్ధంతిని పోటాపోటీగా నిర్వహించడంతో మండల కేంద్రంలో చర్చాంశనీయంగా మారింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్, లక్ష్మీనారాయణ, దానం బాలరాజు, మాధవులు, షేక్ ముబారక్, వరుణ్, సహదేవ్, సెహవాగ్, లక్ష్మయ్య,చారి,గోరిట దామోదర్ రెడ్డి, అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ కుమార్ మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్,పి స్వామి, కొత్త వెంకటేష్, మాజీ డిప్యూటీ సర్పంచ్ ఇబ్రహీం, హుసేనయ్య,సైఫ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకు బ్యాంకర్లు రుణాలు అందించాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్06 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డి సి సి బి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,అదనపు కలెక్టర్ నర్సింగారావులతో కలిసి బ్యాంకర్లతో రుణాల మంజూరుపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 21న వనపర్తి జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు బ్యాంకు రుణాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గద్వాల జిల్లా నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ పథకాలైన ముద్ర, పిఎం ఈజిపి, పీఎం విశ్వకర్మ, పీఎం స్వానిధి, ఎస్ఎంఈ పథకాల ద్వారా ఉపాధి కల్పించే విధంగా యువతకు విరివిగా రుణాలను అందించాలన్నారు. సెప్టెంబర్ 22 నుండి నేటి వరకు వివిధ బ్యాంకర్లు అందించిన రుణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లాకు కేటాయించిన100 కోట్ల రుణ లక్ష్యాన్ని ఈనెల 20 వరకు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో




రుణమేళ, జాబ్ మేళా, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించి యువతకు ఉపాధి కల్పించే దిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎల్డిఎం అయ్యపు రెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సిజిటిఎంఎస్ఇ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మూర్తి,బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా





గద్వాల్( ప్రజా జ్యోతి) డిసెంబర్ 06:

గట్టు మండలం మాచర్ల గ్రామంలో భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, జీవకోటికి జీవరాశులకు హాని కలిగించు విషపూరితమైన క్రిమిసంహారక మందులను నిషేధించాలి ప్రకృతి వ్యవసాయం చాలా మంచిది క్రిమిసంహారక మందులు వలన చిన్నపిల్లల,గర్భిణీ స్త్రీలు మరియు వయసు పైబడిన వారిపై క్రిమిసంహారక మందులు పెరాసిస్ మెదడు వ్యాపి వ్యాధి గర్భకోశ వ్యాధులు వివిధ రకాల అనారోగ్యానికి గురిచేస్తున్నాయి ప్రస్తుత డోనర్ల ద్వారా రసాయనిక మందులను పిచికారి చేస్తున్న సమయంలో మందులు గాలిలో కలిసిపోవడం వలన వ్యవసాయ అనుబంధ రంగాలలో కూలి పని చేస్తున్న కూలీలు గాలిని స్వాచించడం వలన 24 గంటలు తీరకముందే దగ్గు కళ్ళు మొఖము మంటలు రావడము అలర్జీ తయారు కావడం మొదలగున అనారోగ్యానికి గురి కావడం జరుగుతుంది. కూలీలకు ఒక రోజు వేతనము 250 రూపాయలు ఇవ్వడం వలన వారు కుటుంబ పోషణానికి ఆరోగ్యాన్ని చూపించుకోవడానికి ఇబ్బందులు పడుతున్న అందువలన స్త్రీ పురుషులకు సమాన వేతనాలు ఒక రోజుకి 850 రూపాయలు ఇవ్వాలి కూలీలను నైపుణ్యత కలిగిన కూలి కార్మికులుగా గుర్తించి వారికి కార్మిక కార్డులు ఇవ్వాలి స్త్రీలపైన లైంగిక వేధింపులు శ్రమదోపిడి గురవుతూనే ఉంటుంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పల్లె గ్రామాలు బాగుంటే దేశంబాగుంటుంది పని చేసేవారు ఆరోగ్యంగా పనికి తగ్గ వేతనాలు పొందడానికి ప్రతి మానవుని యొక్క హక్కుగా ఉంటుందని ఆయన తెలిపారు ఒకరి దయదాక్షల మీద రోజువారి కూలీ పనిపైన ఆధారపడి చదువు విద్య వైద్య ఆరోగ్యము పెంచుకొని దేశానికి తోడ్పడాలని కూడా తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సంఘం లీడర్ మాల మహేశ్వరి.నర్సమ్మ. పద్మ. జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లావణ్య.గ్రామ పెద్దమనుషులు యువకులు యవ్వనస్తులు కూలీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

**-ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ని నిర్వహించిన**

**-రాయపోల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు**

రాయపోల్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి

భారతదేశంలో మనుషులందరూ సమానమేనని కులమత, జాతివర్గ భేదాలు లేని సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని ఆయన ఆశయాలు ఆచరించినప్పుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు.డా.బీఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సిగ్గుచేటు. ఈ దేశ ప్రజల కోసం తన ప్రాణాలను కుటుంబాన్ని సైతం త్యాగం చేసి రాజ్యాంగాన్ని రచించడం జరిగింది.ఆయన రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి మార్గదర్శకంగా దిశానిర్దేశం చేస్తూ భారత పరిపాలన కొనసాగుతుంది. మానవులకు హక్కులు చట్టాలను కల్పించి సమ సమాజ నిర్మాణం కోసం మానవులందరూ సమానమని, నిచ్చెన మెట్ల వ్యవస్థను తొలగించడానికి అహర్నిశలు కృషి చేశారు.దళితులను అంటరాని వారిగా చూసి ఊరికి దూరంగా వెలివేసి సాటి మనిషిని కూడా మనిషిలాగా చూడని అసమాన భారతదేశంలో ఎన్నో పోరాటాలు చేసి దళిత బహుజనులకు స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వం కల్పించారు.ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ గారిది. కుల మత ధనిక పేద తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఒకే ఓటు ఒకే విలువ కల్పించడం ద్వారా నేడు అగ్రకుల నాయకులు కూడా దళితుల ఇంటికి వచ్చి ఓటు అడుకుంటున్నారు. అలాంటి



మహనీయుడిని ప్రపంచ దేశాలు సముచిత స్థానం ఇచ్చి గుర్తిస్తే ఈ దేశంలో మాత్రం ఒక వర్గానికి పరిమితం చేయడం అగ్రకుల దురహం కారమన్నారు. దళిత బహుజనులు చైతన్యవంతమై రాజ్యాధికారం కోసం పోరాడాలి. రాజ్యాధి కారంలోకి రానీ జాతి అంతరించిపోతుందని అంబేద్కర్ పేర్కొన్నారు. ఓటును అమ్ముకో కూడదని సరైన నాయకుడు ఎన్నుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం గింజలతో అంబేద్కర్ చిత్రం వేసిన రామకోటి రామరాజు

**-భారత రాజ్యాంగ నిర్మాతకు చిత్రంతో ఘన నివాళి**

రాయపోల్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా బియ్యం గింజలను ఉపయోగించి అంబేద్కర్ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో శుక్రవారం నాడు ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం అంబేద్కర్ అన్నారు. పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా జాతి నడిపించిన మహానుభావుడు ప్రపంచ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు.




## యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గా మన్నె కృపానందం ఎన్నిక



రాయపోల్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేస్తామని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నె కృపానందం అన్నారు. శుక్రవారం యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కెసిఆర్ నియంత పాలనకు చరమగీతం పాడి రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రజా పాలనకు ఆమోదం తెలిపారని, ఏడాది ప్రజా పాలనలో రాష్ట్రంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు రాజకీయ పబ్బం కోసం ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని అభివృద్ధిని అడ్డుకుంటూ తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను మధ్య పెడుతున్నారన్నారు. సిద్దిపేట జిల్లాలో యూత్ కాంగ్రెస్ సభ్యులు తనను ఉపాధ్యక్షులుగా ఎంపిక చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. తనకు ఆన్లైన్ ద్వారా ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో యూత్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు మంచి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు దక్కుతాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అంబేద్కర్ గొప్ప సమాజ నిర్మాణ స్థాపకుడు

సిద్ధిపేట ప్రజాజ్యోతి :

అంబేద్కర్ గొప్ప సమాజ నిర్మాణ స్థాపకుడు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిద్ధిపేటలోని పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు ఓ ఒక్క వర్గానికో సొంతం కాదు అని ఆయన అందరివాడు అని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు హక్కులను తెలిపిన మహా నాయకుడు అని అన్నారు. ప్రజలకు రిజర్వేషన్లు హక్కులు కల్పించడమే కాకుండా విధులను కూడా సూచించారు అని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పల్లె తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం దళితుల అభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం కౌన్సిలర్ సాకి ఆనంద్ రియాజుద్దీన్ ఆలకుంట మహేందర్ గయాజుద్దీన్ నంగునూరు మండల అధ్యక్షుడు తప్పేట శంకర్ గ్యాదరి మధు ఫయాజ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**-పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**సిద్దిపేట ప్రజాజ్యోతి :** జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి రావద్దని అధికారులు ఫోన్ చేశారని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మాల యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు పోలీసులు ఎలాంటి ఎస్కార్ట్ ఇవ్వకుండా నిరాకరణ చేశారని మండిపడ్డారు. తనకు ఎస్కార్ట్ అవసరం లేదని తనకు అంబేద్కర్ ఏ రక్షణ అని పేర్కొన్నారు. విగ్రహావిష్కరణ చేసిన స్థలానికి పట్టా ఇవ్వాలని ఇదివరకే కలెక్టర్ కు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ స్థలం యొక్క సమస్యను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన సానుకూలంగా స్పందించాలని తెలిపారు. ఈ స్థలంపై ఎంత పెద్ద వ్యక్తులు అడ్డుపడ్డ పట్టా ఇప్పించి తీరుతానని హామీ ఇచ్చారు.

## రచయితల సంఘం పదేళ్ల సాహిత్య సభలను విజయవంతం చేయండి



**సిద్దిపేట ప్రజాజ్యోతి :** తెలంగాణ రచయితల సంఘం పదేళ్ల సాహిత్య సభలు ఈ నెల 8 న హైదరాబాద్ రవీంద్రభారతి లో జరుగుతాయని తెలంగాణ రచయితల సంఘం ప్రతినిధులు తెలిపారు.. సాహిత్య సభల కరపత్రాన్ని సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శుక్రవారం తెలంగాణ రచయితల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, కవి, రచయిత పొన్నాల బాలయ్య, ప్రధాన కార్యదర్శి గంభీర్ రావు పేట యాదగిరి, సంఘం గౌరవ అధ్యక్షులు తోట అశోక్, టీపీటీఫ్ రాష్ట్ర నాయకుడు తిరుపతి రెడ్డి, జిల్లా వర్కింగ్ జర్నలిస్టు సంఘం, మరసం జిల్లా అధ్యక్షుడు కె. రంగాచారి, ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి, ప్రముఖ కవి పప్పుల రాజిరెడ్డి, తెలంగాణ వికాస సమితి జిల్లా అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి,మరసం ప్రతినిధి అలాజ్ ఆర్మీ శ్రీనివాస్, లాల్ బహదూర్ శాస్త్రి నాంపల్లి రాజులు కరపత్రాన్ని విడుదల చేశారు. 8 వతేది ఆదివారం ఉదయం 10:30 కి సాహిత్య సభలు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ సభల్లో ప్రముఖ కవి, సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, ఎమ్మెల్సీ కవి, రచయిత దేశపతి శ్రీనివాస్, ప్రొఫెసర్ కాశీం, ఆచార్య భుజంగ రావు, వేణుగోపాల స్వామి, కొల్లాపురం విమల,ఆచార్య సూర్యా ధనంజయ్, డాక్టర్, ఏనుగు నరసింహా రెడ్డి, డాక్టర్ మామిడి హరికృష్ణ, నాళేశ్వరం శంకరం, ఘనపురం దేవేందర్, వి. శంకర్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు పాల్గొంటారని తెలిపారు, సభల్లో ప్రధానంగా తెలంగాణ అస్తిత్వ సాహిత్యం – వర్తమాన సందర్భం అనే అంశం పై సాహిత్య సభలు జరుగుతాయని తెలిపారు. ప్రముఖ సాహిత్య కారులు ప్రసంగిస్తారని తెలిపారు.. అనంతరం తెలంగాణ రాష్ట్రం లోని వివిధ జిల్లా లకు చెందిన ప్రముఖ కవులచే కవి సమ్మేలనం జ రుగుతుందని తెలిపారు. ఈ సాహిత్య సభలకు కవులు, రచయితలు, సాహిత్య కారులు పెద్ద సంఖ్య లో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లో ప్రజా పాలన విజయోత్సవాలు

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా**

**రాయపోల్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**

సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రాంసాగర్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందివ్వడం జరుగుతుందని బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, పిల్లలు బడికి పెద్దలు పనికి వెళ్లాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ ఆటపాటలతో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటు నందించడం జరుగుతు ందన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి



కేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రామలక్ష్మి, సవిత, కల్పన, రమణ, ఆయాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ త్యాగం మరువలేనిది మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు

**తొగుట డిసెంబర్ 04( ప్రజా జ్యోతి):**

మండలం లోని వెంకట్రావుపేట్ లో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సమతా యూత్ ఆధ్వర్యంలో లో పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళి అర్పించారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత కాలమంతా దేశాభివృద్ధి ,ప్రజల శ్రేయస్సు కోసమే దారపోశారు. భార్య పిల్లల కోసమే కాకుండా దేశానికి దేశ ప్రజల కోసం తన మేధస్సు ధారపోశారు. తన భార్య బిడ్డలను చంపుకొని ఈ దేశ బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన త్యాగశీలి మరొకరు ఉండరేమో. ఆర్థిక, సామాజిక రాజకీయ అవకాశాల్లో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిది. చివరి శ్వాస వరకు అన్ని కులాల్లోని పేద ప్రజలు,పీడితుల, అణిచివేయబడ్డ వర్గాల అభ్యున్నతి కోసం ఆరాట పడ్డవాడు,వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన వాడు అంబేద్కర్. మానవ వికాసం పరిడవిల్లెందుకు ఆయన చూపిన మార్గం,ఆయన చేసిన రచనలను ప్రపంచ దేశాలు వేనోల్లా పొగడడం భారతీయులు గా మనకు గర్వించదగ్గ విషయం.ప్రపంచ దేశాల్లోని ప్రఖ్యాత విశ్వ విద్యాలయాల్లో ఆయన విగ్రహాలను నెలకొల్పి స్ఫూర్తి పొందుతున్నారు.



అంబేద్కర్ కలలు కన్న అసమానతలు, వర్గ దోపిడీ,దౌర్జన్యాలు,వివక్ష మొదలైనవి లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి కర్ణకర్,సలహాదారుడు కిష్టయ్య, సభ్యులు అనిల్, నర్సింలు నందు,నవీన్,భాస్కర్,నరేష్, లక్ష్మణ్, అనిల్, స్వామి, తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

**-అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు**

**-విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం**

**-ఎస్సై బాలకృష్ణ**

**చిన్నకోడూర్ ,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

మండల పరిధి చంద్లాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల . షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్. ఇవిటీజింగ్. పోక్సో.షీ టీమ్స్. యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్. మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్.. ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి




బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే. అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట షీటీమ్ ఏఎస్ఐ కిషన్, రాజగోపాలపేట హెడ్ కానిస్టేబుల్ సంపత్, సిద్దిపేట షీటీమ్ బృందం మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, స్కూల్ హెడ్మాస్టర్ సత్తయ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల బాలుర పాఠశాలలో.. జిల్లా కలెక్టర్ తనిఖీలు

కోహెడ డిసెంబర్.06 (ప్రజా జ్యోతి)

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి కోహెడ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ఆకస్మికంగా సందర్శించారు. కిచెన్ షెడ్‌ను కలెక్టర్ పరిశీలించి, కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర వంట సామాగ్రి చెడిపోకుండా ఉండేందుకు తగిన పద్ధతులు పాటించాలని సిబ్బందికి సూచించారు. బియ్యం, ఇతర సామాగ్రి నాణ్యతలో రాజీ పడకూడదు. మెనూ ప్రకారం భోజనం తయారు చేయడంతోపాటు విద్యార్థులకు రుచికరంగా ఉండేలా చూడాలని, అందులో మెనూ ప్రకారం మాంసాహారం అందించాలని ఆయన నొక్కి చెప్పారు. భోజనం, విద్యార్థుల చదువులకు సంబంధించిన సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. నీటి ఎద్దడి, స్నానాల గదుల మరమ్మతుల ఆవశ్యకత, డ్రైనేజీ వ్యవస్థ సమస్యలపై ప్రిన్సిపాల్ వెంకట రామిరెడ్డి కలెక్టర్‌కు వివరించారు. కొత్త నీటి సదుపాయం, డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేయడంతోపాటు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దీంతో పాటు క్రీడామైదానంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల విద్యార్థులకు



ఇబ్బందులు కలుగుతున్నాయని గుర్తించారు. చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కూడా సందర్శించారు. కంప్యూటర్, రోబోటిక్స్, సైన్స్ మరియు ఇంగ్లీష్ ల్యాబ్‌ల కోసం కొత్త తరగతి గదులకు ఏర్పాట్లు చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఈ ల్యాబ్‌లకు అవసరమైన గదులను సిద్ధం చేయాలని ఏజెన్సీ అధికారులకు సూచించారు. ఈ పర్యటనల్లో కలెక్టర్ వెంట కోహెడ తహశీల్దార్ సురేఖ, ఇతర అధికారులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

-దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

-జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శశికాంతును సన్మానం

-దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి

రాయపోల్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి

తెలంగాణ యువజన కాంగ్రెస్ ఫలితాల్లో దుబ్బాక నియోజకవర్గం కార్యకర్తలు ప్రభంజనం సృష్టించారు.సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షునిగా రాయపోల్ మండలానికి చెందిన సింధం శశికాంత్,దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా దౌల్తాబాద్ మండలానికి చెందిన బాలశేఖర్ రెడ్డి, దౌల్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పంచమి వినోద్, ఉపాధ్యక్షులుగా నీరుడి కిషోర్, సంబగ అశోక్,కార్యదర్శులుగా పంచమి రామస్వామి, మిద్దె బాబు,యెర్ర రాంబాబు, బొర్ర కృష్ణ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం



యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని యూత్ కాంగ్రెస్ ను బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పడాల రాములు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, నాయకులు పడాల మల్లేశం, కోనాపూర్ గ్రామ అధ్యక్షుడు పంచమి కుమార్ తదితరులున్నారు.

# కోహెడలో.. "జయ జయహే ప్రజాపాలన"

-సాంస్కృతిక కార్యక్రమానికి,జిల్లా కలెక్టర్

కోహెడ డిసెంబర్.06 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపరిపాలన విజయోత్సవాల్లో భాగంగా శుక్రవారం కోహెడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ దుకాణాల సముదాయంలో జరిగిన "జయ జయహే ప్రజాపాలన" సాంస్కృతిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల ఆధ్వర్యంలో విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వ కీలక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనలను ప్రదర్శించారు. మంత్రిగా హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, రోడ్ల మౌలిక వసతుల మెరుగుదలతో పాటు మంత్రిగా తాను సాధించిన విజయాలను పంచుకుంటూ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నల్గొండ జిల్లా నుంచి ఫోన్‌లో మాట్లాడారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మరియు స్థానిక మౌలిక సదుపాయాలను పెంపొందించే ప్రయత్నాలను కూడా ఆయన హైలైట్ చేశారు. ప్రభుత్వ పథకాలైన గృహలక్ష్మి, మహాలక్ష్మి, తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే సాంస్కృతిక ప్రదర్శనలపై జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకాల నుండి ప్రయోజనం పొందని అర్హులైన వ్యక్తులు ప్రజాపాలన సేవా కేంద్రాలలో (ఎంపీడీవో కార్యాలయంలో) దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కోహెడ మండలం తంగెళ్లపల్లిలో ఇంటిగ్రేటెడ్



గురుకుల పాఠశాలను నిర్మిస్తామని, హుస్నాబాద్‌లోని సెట్విన్ సెంటర్‌లో యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలపై ఉద్ఘాటించారు. హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట, రోడ్లు, డ్రైనేజీల మెరుగుదలలు, హుస్నాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యసేవల మెరుగుదల వంటి కీలకమైన అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలిపారు. తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ జరుగుతున్న సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొనేలా ప్రోత్సహించినందుకు ప్రజలకు మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కడెం లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కోహెడ మండల కాంగ్రెస్ నాయకులు పలువురు అధికారులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేస్తా

జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు

చేర్యాల ప్రజాజ్యోతి :



జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మండలం లో ని ఆకునూర్ గ్రామానికి చెందిన అందె నాని బాబు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో 1640 ఓట్లతో జనగామ జిల్లా ఓపెన్ క్యాటగిరిలో విజయం సాధించారు. శుక్రవారం అందె నాని బాబు మాట్లాడుతూ సహకరించిన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు, సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేస్తా అన్నారు.

## నూతన యూత్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ కు సన్మానం

-దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

రాయపోల్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైన రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పాపని నరేష్ ను శుక్రవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా రాయపోల్ మండలంలోని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ఆయన అన్నారు.

## అనుమానాస్పద ప్రదేశాలలో.. పోలీసులు తనిఖీలు



కోహెడ, డిసెంబర్ 06(ప్రజా జ్యోతి)

మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలను ఒక కంటితో కనిపెడుతూ ఉండాలి. గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కొటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో కోహెడ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం, కోహెడ మండల కేంద్రమైన, గ్రామ శివారులో.. జూనియర్ కాలేజ్ పరిసర ప్రాంతాలు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని కోహెడ ఎస్ఐ అభిలాష్ తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు అక్రమంగా రవాణా చేసిన, పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే, అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా హుస్నాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్.ఐ తెలిపారు.

# అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

**– రావుల పల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్**



చేవెళ్ల డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి):

అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని రావులపల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ అన్నారు. చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామస్తులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరిలో ఉన్నత చదువులు చదివేలా చైతన్యం కలిగించారన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ నరేందర్ గ్రామస్తులు అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో రోడ్ల అభివృద్ధికి కృషి



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 6( ప్రజాజ్యోతి)

తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సాయశక్తుల కృషిచేసి సొంత గడ్డ రుణం తీర్చుకుంటానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్,తొర్రూర్, రాగన్నగూడ,ఇంజాపూర్,మన్నెగూడ గ్రామాల్లో ప్రజా పాలనలో అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ తో కలిసి పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.ముందుగా మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి 60 కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని, హయత్ నగర్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు, ఇంజాపూర్ నుండి మునగనూరు వరకు, ఇంజాపూర్ నుండి తొర్రూరు వరకు,సాగర్ హైవే రోడ్డు వరకు సెంట్రల్ లైట్స్ తో సహా రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. సంవత్సర కాలంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 1500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధికారులు, స్థానిక కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన బిఆర్ అంబేద్కర్

**–ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**



ఘట్కేసర్, డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి) :

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ముఖ్య అతిథిగా ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బి-బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ లు విచ్చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు గుర్తు చేస్తూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని అన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ శిల్పి ఇతను కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి(డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడని తెలిపారు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడని అన్నారు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పని చేశాడని, తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడని చెప్పారు. 1956లో అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారని ఈ సందర్భంగా తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది అని, అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబికుతూనే ఉందన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకర బ్యాంకు చైర్మన్ సింగి రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, కౌన్సిలర్లు బండారు ఆంజనేయులు గౌడ్, కడుపొల్ల మల్లేష్, షేక్ జహంగీర్, కుతాది రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుగురి మచెందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, జేఏసీ కమిటీ చైర్మన్ మారం లక్ష్మ రెడ్డి, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, మాజీ సహకార బ్యాంకు చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మేకల దాసు, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు బర్ల దేవేందర్ ముదిరాజ్, మాజీ డైరెక్టర్ నరేష్ గౌడ్, అంబేద్కర్ సంఘం నాయకులు మీసాల మల్లేష్, సత్యనారాయణ, రాందాస్, సదానంద్, ఇరిటం శ్రీనివాస్, శ్రీనివాస్, గద్దం శ్రీనివాస్, ఇరితం జగదీష్, కుతాది సతీష్, రాజేష్, మీసాల అరుణ్, ఫాయుమ్, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో భారీ శబ్దంతో పేలుడు



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 6( ప్రజాజ్యోతి )

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో ఒక్కసారిగా అందరూ ఉలిక్కిపడ్డారు.ఈ సంఘటనకు సంబంధించి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ వివరాలను వెల్లడించారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నందు సూర్యకళ అనే మహిళ అవుట్ సోర్సింగ్ క్రింద పోలీస్ స్టేషన్ ఆవరణ శుభ్రపరిచే పనులు నిత్యం చేస్తుందని,ఈ క్రమంలో శుక్రవారంరోజు మాదిరిగా పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్టోర్ రూమ్ వెనుక పేరుకుపోయిన చెత్తను ఒక దగ్గర పోగేసి నిప్పంటించిందని,పోగేసిన చెత్తలో పాత వాటర్ బాటిల్స్, టైర్స్,చెత్త వలన భారీ శబ్దంతో పేలుడు సంభవించిందని,దీంతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిని సూర్య కళకు నుదుటిపై ఎడమ కంటికి అక్కడక్కడ స్వల్ప గాయాలయ్యాయన్నారు. వెంటనే ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ హుటాహుటిన సూర్య కళను ప్రక్కనే ఉన్న సన్ రైజ్ హాస్పటల్ కి చేర్పి చికిత్స అందించారు.అనంతరం వనస్థలిపురంలోని శారదా కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి పరీక్షలు నిర్వహించి చికిత్స చేయించారు. ప్రస్తుతం సూర్య కళకు ఎలాంటిప్రమాదం లేదని వైద్యులు తెలిపారని అన్నారు. పేలుడు సంభవించిన ప్రాంతంలో క్లూస్ టీం, బాంబు స్క్వాడ్ వారు తనిఖీ చేయడం జరిగిందని, రిపోర్ట్ వచ్చిన తర్వాత పేలుడు గల కారణాలను వెల్లడిస్తామని ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

# భూ పోరాట గడ్డపై డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 6( ప్రజా జ్యోతి )

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన పౌరుల ప్రాథమిక హక్కులు విధులు రాజ్యాంగబద్ధంగా అమలు జరిగినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి సార్థకత ఏర్పడుతుందని, కొందరు రాజకీయ నాయకులు రాజకీయాలకు కులాలు మతాల రంగుల పులుముతూ కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని, ఈ వాస్తవాలను ప్రజలు గమనించి వారికి తగిన బుద్ధి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 3 భూ పోరాట గడ్డపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భారతదేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా సమితి నాయకులు అజ్మీర్ హరి సింగ్ నాయక్, కాటి అరుణ, మధు, నరసింహ, ప్రసాద్, పొన్నాల యాదగిరి, నారాయణరెడ్డి, సుజాత, చందన, నిరంజన్, వీరేష్, వినోద్, సైదులు, గణేష్, భాను మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# డా. ఎల్లంపల్లి నర్సింలు కు హార్దిక శుభాకాంక్షలు





-మీడియా రంగంలో దశాబ్దకాలంగా సేవలందిస్తున్న ఎల్లంపల్లి

-డిసెంబర్ 1 న డాక్టరేట్ అందుకున్న జర్నలిస్ట్ ఎల్లంపల్లి నర్సింలు

-శుభాకాంక్షలు తెలిపిన ప్రజాసంఘాలు, జర్నలిస్ట్ నాయకులు, సామాజిక కార్యకర్తలు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6(ప్రజా జ్యోతి )

గత దశాబ్ద కాలంగా మీడియా రంగంలో ఎన్నో అంశాల్లో రాణించి జాతీయ స్థాయిలో నేర, సామాజిక, రాజకీయ అంశాల్లో విశ్లేషణతో కూడిన వార్తా కథానాలను సమాజానికి అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల.. ప్రజలకు సంబంధించిన అంశాలను వార్తల రూపంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో గత పన్నెండు సంవత్సరాలుగా బెస్ట్ జర్నలిస్ట్ గా ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి గ్రామీణ స్థాయిలో తన ప్రాథమిక విద్యనభ్యసించిన ఎల్లంపల్లి నర్సింలు 2004లో ఎలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి చేతుల మీదుగా ఉత్తమ విద్యార్థి అవార్డును అందుకున్నారు. విద్యాభ్యాసంలో చురుగ్గా ఉండే ఆ రోజుల్లోనే 'రాజీవ్ గాంధీ తరగని ఇంధన వనరులు' వ్యాసరచన పరీక్షలో మొదటి స్థానంలో నిలిచిన ఆయన అప్పటి మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోల్ల శశిధర్ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ విద్యార్థి అవార్డును అందుకున్నారు. ఆటపాటల్లో చురుగ్గా పాల్గొనే అతను వాలీ బాల్ టోర్నమెంటుల్లోనూ అనేక బహుమతులు పొందారు. బాల్యదశలోనే 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' లో చేరిన ఆయన ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా సిద్దిపేటలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్నత విద్య (ఇంజనీరింగ్, ఎంబీఏ)ను పూర్తి చేశారు. అనంతరం ఫైనాన్షియల్ అనలిస్ట్, లెక్చరర్ గా విధులు నిర్వహించిన ఎల్లంపల్లి నర్సింలు వ్యాపార రంగంలోనూ మన్ననలు పొందారు. అంతే కాకుండా గత దశాబ్ద కాలంగా మీడియా రంగంలో తనదైన శైలిలో రాణిస్తూ పలుమార్లు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు అందుకున్నారు. నేర, సామాజిక, రాజకీయ అంశాల్లో వార్తా కథనాలు అందిస్తూ నవతేజ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మీడియా అకాడమీ నుండి జర్నలిజం పట్టాను పొందారు. అనంతరం డిల్లీ వేదికగా ప్రశంసలు పొందారు. తాజాగా, మీడియా రంగంలో తాను అందిస్తున్న సేవలను గుర్తించిన 'ద అమెరికన్ యూనివర్సిటీ, యూఎస్ఏ వారు డిసెంబర్ 1న ముంబై లోని సోఫియా భాభా ఆడిటోరియం లో నిర్వహించిన కాన్వకేషన్ లో గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు జర్నలిస్ట్, డా. ఎల్లంపల్లి నర్సింలు కు శుభాకాంక్షలు తెలిపారు.

# అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి



-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ బాదావత్ సంతోష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేని మహోన్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులాలు, మతాలు ఉన్నటువంటి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని కోరారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన ఆశలకు అనుగుణంగా మనందరం ముందుకు సాగాలన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శని కత మహోన్నతమైన దని జిల్లా కలెక్టర్ కొనియాడారు. అంబేద్కర్ సూచించిన బోధనలు, ఆలోచనలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్ లాల్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్, డిపిఓ రామ్మోహన్రావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్ చిన్న కిష్టయ్య, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంటరాని వర్గాల కోసం చేసిన కృషి చారిత్రాత్మకమే

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి కిషన్

- సిపిఎం, కెవిపిఎస్, సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

- సామాజిక ఆ సమానతలకై నిరంతరం ఉద్యమించాలి



యాచారం, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన, అంటరాని వర్గాల కోసం చేసిన కృషి ఎప్పటికీ చారిత్రాత్మకమే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి. కిషన్ అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం, కెవిపిఎస్, సిఐటియు ఆధ్వర్యంలో తుర్కయంజాల్ లో అంబేద్కర్ విగ్రహానికి ఆ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కిషన్ మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగిస్తూ సామాజిక అసమానతల పట్ల నిరంతరం ఉద్యమించాలని, ప్రధానంగా రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కుల నిర్మూలన, వివక్షతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నిరంతర పోరాటం వల్లే అంబేద్కర్ కు నిజమైన నివాళు లు అర్పించిన వారమవుతామని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

యాచారం, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):

పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులచే పట్టుబడ్డారు. శుక్రవారం సిఐ నరసింహారావు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని మొండి గౌరెల్లిలో శుక్రవారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఓ వాహనాన్ని గమనించారు. పల్లెచెల్కతండాకు చెందిన విస్లావత్ మోతిలాల్, విస్లావత్ మణిపాల్ టాటా సుమో (బిఆర్ నెం. ఏపీ 07 బిజీ 2293) వాహనంలో 23 ప్లాస్టిక్ సంచుల్లో దాదాపు 10 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసే అధిక ధరకు అమ్ముతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్పష్టం చేశారు.

## పాత పరికరాలతో ఫ్యాక్టరీ.. తరచూ ప్రమాదాలు భయాందోళనలో కార్మికులు

సంగారెడ్డి డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)



రాయికోడ్ మండల పరిధిలోని మాటూర్ గ్రామ శివారులో గల గోదావరి గంగ చక్కెర కర్మాగారంలో తరచూ ప్రమాదాలు జరుగుతు ండడంతో శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి పిప్పడ్ పల్లి మోహన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంలో నాణ్యతలేని పరికరాలతో కర్మగారం నిర్మించడం వలన వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని అరికట్టాలని ఫిర్యాదులో విన్నవించడం జరిగింది. కంపెనీ యాజమాన్యంపై కలెక్టర్ గారు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు సరైన నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు. జిల్లా అసెంబ్లీ అధ్యక్షులు దావీదు, ఇంచార్జి పిప్పడుపల్లి మోహన్, సుధీర్ తదితరులు ఉన్నారు.